నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

వరంగల్

గురువారం | జనవరి 04, 2024 | www.navatelangana.com

భద్రకాళి ఆలయాన్ని సందర్శించిన దేవాదాయ కమిషనర్

నవతెలంగాణ-మట్టెవాడ



వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని దేవాదాయ ధర్మాదయ శాఖ కమిషనర్ వి.అనిల్‌కుమార్ బుధవారం సందర్శిం చారు. ఆలయనికి విచ్చేసిన అనిల్ కుమార్ కి ఈవో శేషుభారతి, ప్రధాన అర్చకులు భద్రకాళి శేషులు ఘనంగా స్వాగతం పలికారు. పూజానంతరం దేవాలయ మహామండపంలో కమిషనర్ అనిల్ కుమార్ కి వేదపండితులు, అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేష వస్త్రములు బహుకరించి ప్రసాదం అందచేశారు.

ఆయనతోపాటు కమిషనర్ వెంట వరంగల్ జోన్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంతా రావు లు మేడారం సమ్మక్క సారలమ్మ దేవాలయాల కార్యనిర్వహణాధికారి రాజేంద్ర వరంగల్ దేవాదాయ శాఖ కార్యాలయ సూపరింటెండెంట్ వీరస్వామి, పరిశీలకులు సంజీవ రెడ్డి తదితరులు వున్నారు.

లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలి : డిఎంహెచ్ఓ

నవతెలంగాణ-మట్టెవాడ



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల నోడల్ సిబ్బంది తమకు కేటాయించిన ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలని డిఎంహెచ్ఓ డాక్టర్ బి.సాంబ శివరావు అన్నారు. బుధవారం నోడల్ సిబ్బంది, ల్యాబ్ టెక్నిషియాన్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పిహెచ్‌సి ల వారీగా జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ, క్షయ వ్యాధి నియంత్రణ, మాతా శిశు సంక్షేమ సంబంధించి సమీక్షించారు. ఈ సమావేశంలో డిప్యూటీ డిఎంహెచ్ఓలు డాక్టర్ మదన్‌మోహన్, ఎండి.యాకూబ్ పాషా, డాక్టర్ హిమ బిందు, వి.అశోక్ రెడ్డి, టి. మాధవ రెడ్డి, రవీందర్, లింగమూర్తి, జ్యోతి, శిరీష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరు దరఖాస్తు చేసుకోవాలి : కలెక్టర్



నవతెలంగాణ-వర్ధన్నపేట

అర్హత గల ప్రతి ఒక్కరూ ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని సకాలంలో దరఖాస్తులను అందజేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య సూచించారు. బుధవారం వర్ధన్నపేట మండలంలోని కడారిగూడెం గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని అభయస్తం 6 గ్యారంటీల పథకం దరఖాస్తుల స్వీకరణ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక సర్పంచ్ మంద సతీష్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభలో కలెక్టర్ మాట్లాడారు. గ్రామాన్ని జిల్లాలో ఓడిఎఫ్, ఓడిఎఫ్ ప్లస్ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుటకు సర్పంచ్ సతీష్ కి సహకరించిన గ్రామ సమైక్య సభ్య సంఘాల ప్రతినిధులను, గ్రామస్తులను అభినందించారు. గ్రామంలో పెండింగ్లో ఉన్న పలు సమస్యలను సర్పంచ్ సతీష్ కోరిన విధంగా పరిష్కరించుటకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో వర్ధన్నపేట ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పిటిసి మార్గం బిక్షపతి, ఆర్డీవో, ప్రజా పాలన ప్రత్యేక అధికారి జి డి ఏ సురేష్ కుమార్, ఎంపీడీవో రాజ్యలక్ష్మి, డిప్యూటీ తాసిల్దార్, ఉప సర్పంచ్, ఏపీవో నాగేశ్వరరావు, సిసి గోలి కొమురయ్య, ఐసిడిఎస్, విద్యుత్ ,పి ఆర్ అండ్ ఆర్ డి, వివిధ శాఖల అధికారులు వార్డు మెంబర్లు క్షేత్రస్థాయి సిబ్బంది భాగ్యలక్ష్మి మంద హైమా మహిళా స్వయం సహాయక బందాల లీడర్లు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



నేషనల్ హైవేస్, రైల్వే ప్రాజెక్టులపై సమీక్ష సమావేశం


నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ హైవేస్, రైల్వే, టెలి కమ్యూనికేషన్స్, పెట్రోలియం నేచురల్ గ్యాస్, తదితర ప్రాజెక్టులపై ప్రధానమంత్రి మానిటరింగ్ గ్రూప్ కో-ఆర్డినేషన్ సెక్రెటరీ పికె.త్రిపాఠి న్యూఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. రాష్ట్రంలోని జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, హనుమకొండ, పరకాల రెవెన్యూ డివిజనల్ అధికారులు ఎల్. రమేష్, శ్రీనివాస్, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వరంగల్ పిఐయూ ప్రాజెక్ట్ డైరెక్టర్ మాధవి, డిప్యూటీ మేనేజర్ రాహుల్ పాల్గొన్నారు. ఈ సమీక్షలో మంచిర్యాల-వరంగల్ జాతీయ రహదారి పనుల గురించి, భూ సేకరణ వివరా లను, రైతులకుఅందించాల్సిన పరిహారంవివరాలను వివరించినట్టు డీఎం రాహుల్ తెలిపారు.



ఆరు గ్యారెంటీలతో ఇంటింటా ఇందిరమ్మ ఫలాలు

- విద్యుత్ బకాయిలు రద్దు చేయాలని దళితుల వినతి
- ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితం
- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నవతెలంగాణ-నర్సంపేట

ఆరు గ్యారెంటీలతో ఇంటింటా ఇందిరమ్మ సంక్షేమ ఫలాలను ప్రభుత్వం అందిస్తుందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మహేశ్వరం, పట్టణంలోని 13, 14,15,16 వార్డులలో ప్రజాపాలనలో అభయహస్తం ఆరు గ్యారెంటీలకు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాలకు లబ్దిదారులను ఎంపిక చేయడానికి ప్రభుత్వం ధరఖాస్తులను స్వీకరిస్తుందన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు రవాణ సౌకర్యం కల్పించామన్నారు. కిందటి ప్రభుత్వం ఆరోగ్య శ్రీ బకాయిలు చెల్లించకపోవడంతో అనేక మందికి సరైన సమయంలో వైద్యంఅందని పరిస్థితులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ఇకపై రాజీవ్ ఆరోగ్యశ్రీ రూ.10లక్షలకు పెంచి సకాలంలో ప్రభుత్వం వైద్యం అందిస్తుందని తెలిపారు. మిగతా నాలుగు గ్యారెంటీలకు అర్హులందరు ధరఖాస్తులు అందజేసినట్లయితే వంద రోజుల్లో అమలు చేసి ఇందరమ్మ పాలన అందిస్తుందన్నారు. రేషన్ కార్డుల కోసం ప్రత్యేకించి ధరఖాస్తులు ఇవ్వాల్సిన అవసరం లేదని ఫారాల్లోనే తగిన సమాచారాన్ని ఇచ్చినట్లయితే సరిపోతుందన్నారు. గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా పథకాలు వర్తింపజేస్తామని తెలిపారు. పక్క ఇండ్లు లేని వారికి సొంతస్థలంలో రూ.5లక్షలు మంజూరు చేస్తామని, ఇంటి స్థలం లేనివారికి నివేశన పట్టాలిస్తామని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో మృతి చెందిన వారి కుటుంబాలకు, ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 200యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందిస్తుందన్నారు.దళితులకు చెందిన విద్యుత్ బకాయిలు రద్దు చేయాలనే విజ్ఞప్తిపై ఎమ్మెల్యే స్పందిస్తూ బకాయిలను రద్దుపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాననీ హామీనిచ్చారు.ప్రతి ఒక్కరు మీటర్ అమర్చుకొన్నట్లయితే ప్రస్తుత ఉచిత విద్యుత్‌ను వినియోగించుకోవాలని సూచించారు. పట్టణంలోని లోతట్టు ప్రాంతాల్లో రోడ్లు, డ్రైయినేజీ కాల్వల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. తొలత సావిత్రిబాయి పూలే 193వ జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సావిత్రిబాయి పూలే మహిళలకు చైతన్య స్ఫూర్తి అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకటస్వామి, ఎంఈవో రత్నమాల, కౌన్సిలర్లు వేల్పుగొండ పద్మ, వేముల సాంబయ్య, బత్తిని రాజేందర్, ఎలగంటి విజయకుమార్, ఒర్సు అంజలి, మెప్మా వహిదా, ఆడెపు రమాదేవి, 16వ వార్డు కాంగ్రెస్ నాయకులు బానాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయిపూలే ఆశయ సాధనకు మహిళలు ఉద్యమించాలి





నవతెలంగాణ-నర్సంపేట

పీడిత స్త్రీల విద్యాభివృద్ధికై కృషి చేసిన సావిత్రిబాయి పూలే ఆశయాలకు మహిళలు ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ అన్నారు. బుధవారం సావిత్రిబాయి పూలే 193వ జయంతి నిర్వహించారు. ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ తొలితరం మహిళా ఉద్యమకారిణి,స్త్రీ విముక్తికోసం అహర్నిలు శ్రమించిన సావిత్రబాయి పూలే గొప్పరచయిత్రి అన్నారు. పాఠశాలలను నెలకొల్పి శూద్రులకు విద్య నేర్పిన చైతన్యాన్ని నింపిన గొప్ప యోధురాలు సావిత్రిబాయి అని కొనియాడారు. ఆమె అందించిన స్ఫూర్తితో మహిళలు చదువుల్లో ప్రతిభ చాటుతూ పోరాటాలలో ముందు వరసలో నిలువాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పీ.గణేష్, కే.శివ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఏఐఎఫ్‌డీడబ్ల్యూ ఆధ్వర్యంలో..

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 193వ జయంతిని నిర్వహించారు. ఏఐఎఫ్‌డీడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్య దర్శి వంగల రాగసుధా ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి నివాళ్లర్పించారు. జన్ను జమున అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రాగసుధా మాట్లాడుతూ భారత దేశతొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రి బాయి పూలే సామాజిక రుగ్మతలను నిరసిస్తూ ఉద్యమించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సమైక్య నాయకురాలు చొప్పరి పద్మ, గోనెల అనిత, గుజ్జుల ప్రియాంక, చింతకింది మనమ్మ, జన్ను నీల, గనిపాక బింధు, గజ్జి అరుణ, మైదం పద్మ,మహమ్మద్ ఫాతిమా, మెరుగు జయ తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : పీడిత ప్రజల కోసం, స్త్రీల విద్యావద్ధి కోసం కషి చేసిన తొలితర మహిళా ఉద్యమకారిని సావిత్రిబాయి పూలే అని గుడిబడి హెచ్ఎం వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం కాశిబుగ్గలోని గుడిబడిలో సరిత అధ్యక్షతన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

నెక్కొండ రూరల్ : మండలం చంద్రుగొండ గ్రామంలో సావిత్రిబాయి పూలే మహిళా సంఘం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవనంలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాంకాల యాదగిరి ముఖ్యాఅతిథిగా హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పుమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షురాలు మాంకల కల్యాణి, ప్రధాన కార్యదర్శి కొమ్ముల జ్యోతి, సభ్యులు మాంకాల రుతమ్మ , అన్నపూర్ణ ,ఎల్లమ్మ శుభశ్రీ, సరోజన, మల్లికాంబాలు పాల్గొన్నారు.

స్వేరోస్ ఆధ్వర్యంలో....

పర్వతగిరి : స్వేరోస్ ఇంటర్నేషనల్ పర్వతగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో పర్వతగిరి మోడల్ స్కూల్‌లో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భీమ్ డ్రమ్ వ్యవస్థాపక అధ్యక్షులు నలిగంటి శరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసిన అనంతరం మహిళ ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా నలిగంటి శరత్ మాట్లాడుతూ స్త్రీ విద్య కొరకు తన జీవితాంతం గొప్ప త్యాగపూరితమైన కృషిచేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీదేవి, నోడల్ ఆఫీసర్ గాయప్పు లింగారెడ్డి, ఎంపీటీసీలు మాడుగుల రాజు,బోట్ల మహేంద్ర, సర్పంచ్ గౌరారపురాజు, స్వేరోస్ జిల్లా బాధ్యులు గారే జయరాజ్, మండల బాధ్యులు కసర్ల రా జు, గౌరారపు రజిని కాంత్, భూక్య ప్రవీణ్, బానోత్ రమేష్, అనిల్ , బొండ ప్రకాష్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




ఆర్టీసీ బస్సుల్లో ఆర్టీవో నిబంధనలు వర్తించవా

- ఉచిత బస్సు ప్రయాణం క్షేమమేనా..




నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అని అధికారికంగా వెలువడగనే మహి ళలు గతంలో కంటే ఎక్కువగా ప్రయాణాలు చేస్తున్నట్లు సమాచారం. మ హిళలు బస్సులో వెళ్లేందుకు ఆసక్తి చెప్పున్నట్లు కన్పిస్తుంది. చాలామంది మ హిళలు ఆధార్‌కార్డు లేదా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డులు వెంట తీసు కునీ, బస్సుప్రయాణం చేయడానికి ముక్కువ చెబుతున్నారు చెప్పినప్పటికీ కొంత మందికి ఆధార్‌కార్డు తీసుకొని ఇప్పటివరకు అప్డేట్ చేసుకొని వాళ్ళు ఉండడం వలన ఒకరి ఆధార్‌కార్డులు మరొకరు తీసుకొని వస్తున్నట్లు తెలుస్తోంది. బస్సులలో ఎక్కువ రద్దీ ఉండడం వల్ల కొంత దూరం వెళ్లినతర్వాత బస్సులో ప్రక్కకు ఆపి మహిళలకు జీరో టిక్కెట్లు , పురుషులకు డబ్బులు తీసుకొని టికెట్లు ఇచ్చిన తర్వాత మాత్రం అక్కడి నుండి బస్సు కదులుతుందని తద్వారాప్రయాణించాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కో వాల్సి వస్తుందని పలువురు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్సు లో కిక్కిరిస్తున్న జనంతో బస్సులో ఒకరికొకరు తోపుకోనీ మహిళలు గొడవలకు దిగుతున్న సంఘటనలు అడపాదడపా కనిపిస్తున్నాయి.

దానితోపాటు పరుసుల చోరీలు కూడా జరిగిన సంఘటనలు లేకపోలేదు. ఇదిలా ఉంటే 2024 ఫిబ్రవరిలో మేడారం జాతర కావడం వలన చాలా మంది వేములవాడవెళ్లి తర్వాతనే మేడారం వెళ్తూ ఉంటారు అందు వల్ల మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రభుత్వం కల్పించడంతో కుటుంబ సమేతంగా వెళ్తుండడంతో బస్సుల్లో సామర్థ్యం కంటే మించి ప్రయాణిస్తుండడం గమనార్హం. ఆర్టీవో నిబంధనలు వర్తించవా అని పలువురు గుసగుసలాడుకుంతున్నారు.ఏదిఏమైనప్పటికి పనికి ఈ ఐదేళ్ల కాలం మహిళలకు ఉచిత ప్రయాణం సాఫీగా కొనసాగుతుందో ? లేదోనని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.


బస్సుల్లో ప్రయాణించాలంటే భయమేస్తుంది :

ఎల్లమ్మ ఎలుకుర్తి



ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అని చాలామంది రావడం వలన ముసలోళ్లకు సీట్లు దొరకక పోయేసరికి నిలబడి పోతున్నాం. బస్సులలో ఎక్కువ మంది ప్రయాణించడం వల్ల ఊపిరాడక ఇబ్బందులు పడుతున్నాం.

సీట్ల కోసం ఎగబడుతున్నారు : సుశీల



ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం మహిళలు ప్రయాణించడం వల్ల సీట్లు దొరకకపోవడం వలన కొట్టుకుంటున్నారు. కొంతమంది బస్సు ఆగక ముందే సీట్ల కోసం బస్సు ఎగబడుతున్నారు. సీట్లో కూర్చున్న వారి కంటే బస్సులో నిలబడిన వాళ్లే ఎక్కువగా ఉండటం వల్ల ఒక్క కాలు మీద నిలబడి ప్రయాణం చేయవలసిన పరిస్థితి వచ్చింది.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ కోరారు. మండలంలోని అన్నారం షరీఫ్,పర్వతగిరిల్లో ప్రజాపాలన గ్రామసభలను బుధవారం ఆయన సందర్శించి లబ్దిదారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కూసం రాంచందర్, ఎంపిటిసి బోట్ల మహేంద్ర, నాయకులు గొడుగు రమేష్, గొడుగు బిక్షపతి, పిన్నింటి సునీల్ రావు, జూలపల్లి గంగాధర్ రావు, కంటెం సుధాకర్, దా రం పూర్ణచందర్, పోకల శంకర్, వీరస్వామి, కనకరాజు, గాడిపెల్లి రాజు త దితరులు పాల్గొన్నారు. మండలంలోని అన్నారం షరీఫ్‌లో కాంగ్రెస్ కార్యకర్త మల్లయ్యను పరామర్శించారు.

జనవరి 3ను మహిళా దినోత్సవంగా ప్రకటించాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మహిళల అభ్యున్నతికి కృషిచే సిన సావిత్రిబాయి పూలే జ యంతిని పురస్కరించుకొని జ నవరి 3వ తేదీని జాతీయ మ హిళా దినోత్సవం గా ప్రకటిం చాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సావిత్రిబాయి పూలే 193వ జయంతి వేడుకలను బుధవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రంగశాయిపేట, శంభునిపేట జంక్షన్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి, మహాత్మ జ్యో తిరావు పూలే సామాజిక న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కేడల ప్రసాద్, కేయూ జేఏసీ చైర్మన్ కత్తెరపల్లి దామోదర్‌లు సావిత్రిబాయి చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్య క్షుడు ఊసిల్ల కుమార్, బిఆర్ఎస్ నాయకులు తరగల ప్రసాద్, ఎండి యాకూబ్, కారు శ్రీపాల్, బన్న కృష్ణ, కడిదల చంద్రమౌళి, కత్తెరపల్లి గంగరాజు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన కమీషనర్



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం వరంగల్ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్యను జీడబ్ల్యూఎంసీ కమీ షనర్ షేక్‌రిజ్వాన్‌బాషా మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేసి 2024 నూతన ఆంగ్ల సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు.

పాలిటెక్నిక్ కళాశాలకు పూర్వ విద్యార్థుల విరాళం

నవతెలంగాణ-వరంగల్



ఈద ఇనిస్టిట్యూట్ ఫర్ సివిక్ లీడర్ షిప్ ఫౌండేషన్ తరుపున తరగతి గదుల్లో విద్యార్థులకు డ్యుయల్ డెస్క్ బెంచెస్ కొరకు వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పూర్వ విద్యార్థులు ఈద వాసుదేవరెడ్డి (1981-84) రూ.1లక్ష, కట్ట మహిపాల్‌రెడ్డి (1978-81) రూ.25 వేలు విరాళంగా అందజేశారు. మొత్తం రూ.1.25 లక్షల విరాళాలతో ఏర్పాటు చేయించిన డ్యుయల్ డెస్క్ బెంచీలను బుధవారం వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పూర్వ విద్యా ర్థుల సం ఘం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్, వివిధ బ్రాంచీల శాఖాధిపతులు, బోధనా సిబ్బంది సమక్షంలో తరగతిగదుల్లో విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి ప్రభాకర్, వివిధ శాఖాధిపతులు హైదర్ అలీఖాన్, పి.శ్రీదేవి, జి.నటరాజ్ శేఖర్, ఎం.వెంకన్న, ఎ.రాజేశ్వర్‌రావు, వర్క్‌షాప్ సూపరింటెండెంట్ ఎస్.నాగరాజరావులు శాలువాతో సన్మానించి, జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం గౌరవ అధ్యక్షులు టీ ఎస్ స్వామి, అధ్యక్షులు భీమ్‌రావ్, ప్రధాన కార్యదర్శి ఆనంద్‌కుమార్, కోశాధికారి నాగరాజరావు, ప్రచార కార్యదర్శి మేకల అక్షయ్ కుమార్, కార్యవర్గ సభ్యులు అంజయ్య, దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలో అమీనాబాద్ మోడల్ స్కూల్ పదవ తరగతి విద్యార్థి కార్తీక్ రాష్ట్రస్థాయి షుటింగ్ బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి విజయవాడలో ఈ నెలలో 12, 13, 14న జరిగే సౌత్ జోన్ నేషనల్ పోటీలకు ఎంపిక అయినట్లు ప్రిన్సిపల్ ఎస్, పీ ప్రసన్న లక్ష్మి బుధవారం తెలిపారు. అనంతరం కార్తిక్‌ను పిఈటి ఆకుల రమేష్ ను ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు.

దరఖాస్తు ఫారాలు అందించాలి : సీపీఎం

నవతెలంగాణ-చెన్నారావుపేట



అరకొర ప్రజాపాలన దరఖాస్తు పత్రాలు, అందకపో వడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారని సిపిఎం మండల నాయకులు పరికి మధుకర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఉప్పరపల్లిలో దరఖాస్తు పత్రాలు అందని లబ్ధిదారులతో నిరసన తెలిపారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మధుకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తులు నత్తనడకన సాగుతున్నాయని 6వ తేదీతో గడువు ముగియనుండడం, పూర్తిస్థాయిలో దరఖాస్తు పత్రాలు అందకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులను అడగగా నిర్లక్ష్యంగా వ్యవహస్తున్నారని ఆయన అన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి రేషన్‌కార్డు లబ్ధిదారుల కుటుంబాలకు అనుగుణంగా ప్రజాపాలన దరఖాస్తు పత్రాలను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పోగుల అశోక్, గొల్లపల్లి స్వామి, కుక్కల నరేష్, రెడ్డబోయిన రాజు, కుక్కల రాజు, రెడ్డబోయిన కుమార్,ఎండి మౌలాన్త దితరులు పాల్గొన్నారు.


నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే కార్యక్రమం

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని పాపయ్యపేటలో నేషనల్ ఫ్యామిలి హెల్త్ సర్వే కార్యక్రమాన్ని ప్రవీణ్ ఐటీ, రాందాస్ ఆధ్వర్యంలో బుదవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ ఈ కార్యక్రమాన్ని రెండుదశల వారిగా సర్వే నిర్వహించి కుటుంబానికి పెద్ద పేరును నమోదు చేయడం జరుగుతుందన్నారు.రాబోవు రెండు నెలలు వైద్యపరీక్షలు నిర్వహించడానికి వచ్చే వైద్యాధికారుల కోసం మ్యాపింగ్ తోడ్పడుతుందని అన్నారు. ఈనేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వేలో భాగంగా గ్రామం లో ఆరోగ్య కుటుంబ వివరాలు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో నవీన్, జాటోతు యాకుబ్, ఎస్ఎంసి చైర్పర్సన్, చిత్ర శేఖర్, అబ్బు దాసిరమఆశ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

దరఖాస్తుల కొరతతో ప్రజల ఇక్కట్లు

నవతెలంగాణ-హన్మకొండ



ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలుకు ప్రవేశపెట్టిన ప్రజా పాలన దరఖాస్తుల కార్యక్రమం అస్తవ్యస్తంగా తయారవుతుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమానికి డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు శ్రీకారం చుట్టింది. ముఖ్యమంత్రి రేవంత్‌తో పాటు మంత్రులు, అధికారులు దరఖాస్తులతో పాటు ప్రజలకు అన్నిఏర్పాట్లు చేశామని పైకి చెబుతున్న క్షేత్రస్థాయిలో ప్రజాపాలన కార్యక్రమం అస్తవ్యస్తంగా తయారై ప్రజల్ని ఇబ్బందుల పాలుచేస్తుంది. దరఖాస్తుల కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. ప్రభుత్వం గ్రామాల వారీగా లెక్కలు వేసి గ్రామాల్లో ఉన్న గృహాల సం ఖ్య ఆధారంగా దరఖాస్తులను అధికారుల ద్వారా ప్రజా పాలనకు ముందే పంపించారు. కానీ అధికారులు అనుకున్నది ఒక్కటి క్షేత్ర స్థాయిలో అవుతున్నదొకటి సహజంగా గ్రామాల్లో కుటుంబాల్లోని గహంలో ఒక కుటుంబం మాత్రమే ఉండదు. అన్న తమ్ముళ్ళతోపాటు రెండు మూడు కుటుంబాలు ఉంటాయి దరఖాస్తులు ఒకే కుటుంబానికి పంపడంతో మిగతా కుటుంబాలు దరఖాస్తులు లేక పోవటంతో అధికారులతో తీవ్ర స్థాయిలో వాగ్వాదం చేస్తున్నారు. ప్రజా పాలన దరఖాస్తులు తీసుకోవడానికి ప్రభుత్వం ఈనెల 6 వరకు మాత్రమే డెడ్ లైన్ విధించింది దీంతో మరో రెండు రోజులు మాత్రమే మిగిలిఉంది.

నగరంలోని వార్డుల్లో, గ్రామాల్లో ఇప్పటికీ చాలామంది దరఖాస్తులు లేక ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజాపాలన దరఖాస్తుల గడువు పెంచి దరఖాస్తులు అందరికీ అందుబాటులో ఉండాలని ప్రజలు కోరుతున్నారు.

క్రీడాకారులను ప్రోత్సహించాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి క్రీడాకారులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహించాలని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. మండలంలోని పెద్దకొడపాకలో బుధవారం గ్రామ యువ క్రీడాకారులకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వాలీబాల్ కిట్ ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించడం లేదన్నారు. క్రీడ రంగానికి అధిక నిధులు కేటాయించలేకపోతున్నారన్నారు. రాష్ట్రంలో, దేశంలో క్రీడాకారులు కోట్ల మంది ఉన్నారన్నారు. క్రీడాకారులను గుర్తించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారిని ప్రోత్సహించలన్నారు. క్రీడారంగానికి అధిక నిధులను కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు మంద అజయ్, కోగీల గణేష్, రేణికుంట్ల శశాంక్, యోగి, రామ్ చరణ్, బిట్టు, పవన్, కళ్యాణ్, సందీప్, నవీన్, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్అండ్‌బి ఈఈ సన్మానించిన వాకర్స్ అసోసియేషన్



నవతెలంగాణ-సుబేదారి

నేషనల్ హైవే ఆర్అండ్‌బీ ఈఈ కోడం మనోహర్‌ను బుధవారం ఆర్ట్స్ కళాశాల వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి సన్మానించారు. కరీంనగర్ నుంచి హన్మకొండ కు బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ కార్యక్రమంలో హనుమకొండజిల్లారైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్రబెల్లి వెంకటేశ్వరరావు, బీజేపీ జనరల్ సెక్రటరీ మట్ట రాజశేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ జనరల్ సెక్రటరీ మట్టపెల్లి రమేష్ కుమార్, టిఎస్ఎన్‌పిడిసిఎల్ జూనియర్ అసిస్టెంట్ నాగవెల్లి ప్రసాద్, లైన్‌మెన్ సదన్, శ్రీ వైష్ణవ సంఘం వైస్ ప్రెసిడెంట్ టి. రవి కుమార్, లక్క నవీన్ చందర్, బండి అజయ్ కుమార్, గాలిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి



నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ ప్రభుత్వం అభయ హస్తం 6 గ్యారెంటీ పథకాలను అందించడానికి చేపడుతున్న ప్రజాపాలన గ్రామ సభల్లో అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్ అన్నారు.మండలంలోని శాయంపేట, తహరాపూర్, సూరంపేట గ్రామాల్లో బుధవారం ఆయా గ్రామాల సర్పంచులు కందగట్ల రవి, తాటికొండ మౌనిక రవికిరణ్, బోల్లెద్ల రజిత రఘుపతి రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభలలో ముఖ్యఅతిథిగా స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్ పాల్గొని దరఖాస్తు చేసుకునే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సమావేశాల్లో తహసిల్దార్ సుభాషిని, ఎంపీఓ రంజిత్ కుమార్, ఏవో గంగాజమున, ఎన్పీడీసీఎల్ ఏఈ రాజకుమార్, ఆర్ఐ శరత్‌కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత, ఏపీఎం శ్రీధర్ రెడ్డి, టీం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే చల్లా పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధులు వైద్యుల వీరారెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించారు. బాధిత కుటుంబాన్ని బుధవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిసందర్శించి ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పిఎసిఎస్ వైస్‌చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, సర్పంచ్ చిట్టి రెడ్డి రాజిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఘంటా శ్యాంసుందర్ రెడ్డి, జయపాల్ రెడ్డి, సమ్మిరెడ్డి, రాజిరెడ్డి, కిరణ్ పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం



నవతెలంగాణ-శాయంపేట

రక్తదానం ప్రాణదానం తో సమానం అని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సాయికృష్ణ అన్నారు. చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 193 వ జయంతిని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో ఏబీఎస్ఎఫ్, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. 30 మంది యువకులు రక్తదానం చేయగా డాక్టర్ సాయికృష్ణ, డాక్ట ర్ వినయ్ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగుల పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ సమాజంలో మహిళల హక్కుల కోసం పోరాడిన దీనవనిత సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఆమె కృషిని గుర్తించి ఆమె జయంతిని ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు మగ్గం సుమన్, ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నాలికె ప్రతాప్, ఏవైఎస్ అధ్యక్షుడు కొంగరి విజయ్ ప్రకాష్, కార్యదర్శి శివ, సన్నీ, వికాస్, బిట్టు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాపాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

● హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న 'ప్రజాపాలన' కార్యక్రమంలో అభయహస్తం పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ కలెక్టర్ సిక్తాపట్నాయక్ కోరారు. హనుమకొండ నక్కలగుట్ట లోని వాటర్ ట్యాంక్ వద్ద అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణకు ప్రజాపాలన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ప్రజాపాలన కార్యక్రమానికి సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ గొడిశాల రవీందర్‌గౌడ్ చదివి వినిపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందించేందుకు ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం అందించనున్న పథకాలకు ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి దరఖాస్తులను జనవరి 6వ తేదీ వరకు స్వీకరిస్తున్నామని తెలిపారు. దరఖాస్తు పత్రంలో సరైన వివరాలను నింపి ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ లను జత చేసి వార్డు సభ, గ్రామసభల్లో అందజేయాలన్నారు.

దరఖాస్తు ఫారాలు సరిపోను ఉన్నాయని, ఎలాంటి కొరత లేదని ఒకవేళ ఇంకా అవసరమైతే దరఖాస్తు ఫారాలను సిద్ధం చేస్తామన్నారు. ప్రజా పాలన కౌంటర్ల వద్ద దరఖాస్తు ఫారాలను తీసుకోవచ్చని ప్రజలకు సూచించారు. దరఖాస్తు పత్రం నింపేటప్పుడు ఏవైనా సందేహాలు ఉంటే ప్రజా పాలన కౌంటర్ల వద్ద హెల్ప్ డెస్క్ ల వద్ద ఉండే అధికారులను అడగవచ్చునని పేర్కొన్నారు.ప్రజాపాలన నిర్వహించే ఒక్కోవార్డు సభలో దరఖాస్తుదారులనుండి పత్రాలను స్వీకరించేందుకు పదికౌంటర్ల వరకూ ఏర్పాటు చేశామని అన్నారు. కౌంటర్లను ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేయడం వలన, ప్రశాంత వాతావరణం ఉన్నందున సరైన వివరాలతో దరఖాస్తు పత్రాన్ని నింపివార్డు సభలు నిర్వహించే కౌంటర్ల వద్ద ప్రజలు అందజేయాలన్నారు. ఒక కుటుంబానికి ఒకే దరఖాస్తు ఫారం ఇవ్వడం జరిగిందని, దానిలోనే అభయ హస్తం గ్యారెంటీలకు సంబంధించిన పథకాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. గడువు తేదీనాటికి ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో డిఈ సంతోష్ బాబు, ఇతర అధికారులు, డివిజన్‌వాసులు పాల్గొన్నారు.

గృహలక్ష్మీ పథకాన్ని ప్రభుత్వం చేయడం రద్దు సరైందికాదు

● మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



నవతెలంగాణ-ఆత్మకూరు

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన గృహలక్ష్మీ పథకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి రద్దు చేయడం సరైంది కాదని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్ర భుత్వం పేదవాడి సొంతింటికల నెరవేర్చడమే లక్ష్యం గా ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకంలో ఎంపిక చేసిన లబ్ధిదారలను అభయహస్తం పథకంలో ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గృహలక్ష్మి పథకంలో నిర్మాణంలో ఉన్న ఇండ్లకు ఆరు గ్యారేంటీలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల్లో చేర్చిబిల్లులు చెల్లించాలని కోరారు. పార్టీలకు అతీతంగా, జిల్లా కలెక్టర్లు, అధి కారుల ప్రత్యక్షంగా లబ్ధిదారులను ఎంపిక చేసి ఇల్లు నిర్మాణ పనులు ప్రారంభం చేసిన వారికి మంజూరు పత్రాలు అందజేయడం జరిగింది. లబ్ధిదారులుఉన్నఇండ్లను కూల్చేసి, అప్పోసొప్పో చేసి నూతన ఇండ్లను నిర్మించుకుంటున్న లబ్ధిదారులను ఇండ్లను రద్దు చేయడం సరికాదని అన్నారు. గృహలక్ష్మి పథకంలో నిర్మాణ దశలో ఉన్న ఇండ్ల లబ్ధిదారులను రద్దు చేయొద్దని కోరారు. ఈ విషయంలో సిఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పునరాలోచన చేయాలని కోరారు. లబ్ధిదారులకు న్యాయం చేయకుంటే వారికి అండగా ఉండి వారి పక్షాన పోరాడతామని హెచ్చరించారు. ఒక్క పరకాల నియోజకవర్గంలో గృహలక్ష్మి పథకంలో ఇండ్లు నిర్మాణం ఎక్కువగా చేపట్టారన్నారు. కాకుంటే మళ్లీ అధికారులతో పునఃపరిశీలన చేసి లబ్ధిదారులకు బిల్లులు మంజూరు చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రేవూరి సుధాకర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బొల్లోజు కుమారస్వామి, కాంతాల కేశవ రెడ్డి,పాపాని రవీందర్, రేవూరి ప్రవీణ్ రెడ్డి, బాషబోయిన సాగర్,ఎండీ అంకూస్, పూజారి రాము, నత్తి సుధాకర్, తిరుమల సర్పంచ్ రంపిసా మనోహర్, శుంకరీ శివ, పెరుమాండ్ల బిక్షపతి, వడ్డేపల్లి వేణు,తదితరులు పాల్గొన్నారు.

మాదిగ జాతి బిడ్డలను ఐక్యం చేయడమే ప్రధాన లక్ష్యం

● మాస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మిద్దెపాక రవీందర్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రాష్ట్రంలో ఉన్న వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలూ, ఉద్యమ సంఘాలతోపాటు వివిధ రంగాల్లో ఉన్న మాదిగ జాతి బిడ్డలను అందరికి ఒకే వేదిక మీదకు తీసుకువచ్చి ఐక్యత అభివది లక్ష్యంగా మాదిగల ఐక్య సంక్షేమ సంఘం (మాస్) పనిచేస్తుందని వ్యవస్థాపక అధ్యక్షుడు మిద్దెపాక రవీందర్ తెలిపారు. బుధవారం రోజునహన్మకొండ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం జరిగింది. నూటికి 80శాతం సమాజాన్ని ప్రభావితం చేసే రాజకీయ రంగంలో ఐక్యత సాధించకుండా మొత్తం మాదిగ జాతిని ఐక్యం చేయలేమన్నారు. అన్ని రాజకీయ పార్టీలు మాదిగలను రాజకీయంగా తిప్పుకుంటూ ఇతర సామజిక వర్గాలతో సమానంగా ఆర్థికంగా, రాజకీయ పదవులలో గుర్తింపు ఇవ్వడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సింగిల్ బిగ్గెస్ట్ కులంగా ఉన్నప్పటికీ ఏ ప్రభుత్వం వచ్చిన మాదిగలకు అన్యాయం జరుగుతూనే ఉందన్నారు. ప్రభుత్వ ప్రయివేటు ఉద్యోగ రంగాలతో పాటు అనేక రంగాలలో మాదిగలు వివక్షతకు గురవుతున్నారు. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు మాదిగలకు గుర్తింపు కోసం మాస్ ఏర్పడింది.మాస్' ఇక నుండి- మాదిగ జాతిని ఏకం చేయడంతో పాటు రాజకీయ, ఉద్యోగ, పాత్రికేయ, డప్పు కళాకారులతో పాటు విద్యార్థి, యువజన, మహిళా రంగాలలో ఉన్న వారిని ఐక్యం చేస్తూ, వారి ఆర్థిక, రాజకీయ, సామజిక అభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు. మాదిగల ఐక్యత - అభివృద్ధి కోరుకునే వారందరూ కలసి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు కమిటీలను ఏర్పాటు చేసి అందరిని కలుపుకొని ముందుకు సాగుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాదిగల ఐక్య సంక్షేమ సంఘం(మాస్) వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్, సర్పంచ్ కంచర్ల రమేష్, ఆరూరి రంజిత్ కు మార్, బంధుగుల వేణు, కొంగర సుదర్శన్, ధర్మపురి శ్రీనివాస్, ఇసంపల్లి సైదులు, బిర్రు కర్ణాకర్, మల్లెపాక కుమారస్వామి, ఎం.మహేందర్, పి.రాజు, జోగుల కుమార్, ఎం.కరుణాకర్, డి.ప్రశాంత్, జై.కుమార్, విప్రవీ ణ్, బి.రాజు, జే.రాజు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నుండి స్వామి చరణ్ బహిష్కరణ

హనుమకొండ : హనుమకొండ కుమార్ పల్లి చెందిన సిపిఐ మాజీ కార్పొరేటర్ మంచాల స్వామి చరణ్ ను సిపిఐ పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి తెలి పారు. గతంలో పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘించి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు తెలిపారు.

ప్రజాపాలన దరఖాస్తు కేంద్రాలని పరిశీలించిన అసిస్టెంట్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా

నవతెలంగాణ-దామెర

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన అభయ హస్తం 6 గ్యారంటీలలో భాగంగా ఐదు గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తు స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన అసిస్టెంట్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల . దామెర మండల కేంద్రంలో నీ గ్రామపంచాయతీ వద్దదరఖాస్తులు స్వీకరిస్తున్న కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం మండలంలోని సింగరాజు పల్లి లో దరఖాస్తులు స్వీకరిస్తున్న కేంద్రాన్ని పరిశీలించి అక్కడి ప్రజలను ఫారాలు అందుతున్నాయా అని, అనంతరం అధికారులను మౌలిక వసతుల కల్పనపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు' ఏపీఎం ఝాన్సీ 'ఇతర అధికారులు ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



సావిత్రిబాయి పూలే నేటి యువతకు ఆదర్శం

● డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి


నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ




చదువుల తల్లి సావిత్రిబాయి పూలే నేటి యువతకు ఆదర్శనీయమని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి అన్నారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో హనుమకొండ రాంనగర్ లో సావిత్రిబాయి పూలే 193వ జయంతి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాలకు విద్యను అందించడం కోసం జీవితాంతం కషి చేసి, మహిళలకు విద్యను అందించడం కోసం పాఠశాలలను ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి ఆమెని, సమాజంలో మూఢనమ్మకాలు, నిర్మూలన, మహిళలపై జరుగుతున్న వివక్ష కు వ్యతిరేకంగా, పోరాటం చేశారు, మహిళల హక్కులే మానవ హక్కులని చాటి చెప్పారని, సమాజంలో ఎన్నో అవమానాలను ఎదుర్కొని, మహిళలకు విద్యను అందించడం కోసం, కృషిచేసిన సావిత్రిబాయి పూలేను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి, శివరాత్రికరుణాకర్, సముద్రాల అనిల్‌లు పాల్గొన్నారు.

వాడవాడలా ఘనంగా సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు











నవతెలంగాణ-హన్మకొండ

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సీపీఎం) హనుమకొండ సౌత్ మండల కమిటీ ఆధ్వర్యంలో 31వ డివిజన్ మహాత్మ జ్యోతిరావు పూలే నగర్ పార్టీ ఆఫీసులో హనుమకొండ మండల కమిటీ సభ్యులు ఆలకుంట యాకయ్య అధ్యక్షతన బుధవారం సావిత్రిబాయి పూలే 193వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం హనుమకొండ సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళా విద్యావంతురాలుగా చైతన్యవంతురాలుగా సమాజంలో స్వేచ్ఛగా సమానత్వంగా మహిళ హక్కులను కాపాడటానికి ఒక ముఖ్యమైన భూమికను సావిత్రిబాయి పూలే పోషించారని కొనియాడారు. కానీ అనాదికాలంలో ఉన్న సంస్కృతి సాంప్రదాయాలు కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు సనాతన ధర్మాల పేరుతో మూఢనమ్మకాల పేరుతో స్త్రీలని ఇప్పటికీ స్వేచ్ఛగా పురుషునితో సమానంగా చూడటంలో విఫలమైందని ఆయన అన్నారు. మహిళలు విద్యావంతులుగా మారితే శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంలో ముందుకు సాగితే స్ఫూర్తి ఎలా ఉంటుంది అనేది గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అప్పుడు మాత్రమే సావిత్రిబాయి పూలే గారికి సరైన ఘనమైన నివాళులర్పించే వాళ్ళం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ సౌత్ మండలం సభ్యులు దూడపాక రాజేందర్, బొల్లారం సంపత్ ,నోముల కిషోర్ ,కంచర్ల కుమార్ స్వామి, ఎన్నం వెంకటేశ్వర్లు, చెరుపెల్లి కుమారస్వామి, పల్లగొండ శ్రీకాంత్, రాజేందర్, రమేష్, స్రవంతి,సరిత పాల్గొన్నారు.

సుబేదారి : భారతదేశపు తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 193 వ జయంతి కార్యక్రమాన్ని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య బన్న ఐలయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా ప్రిన్సిపల్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో విద్యాభివృద్ధి కోసం నిరంతరం పాటుపడిన గొప్ప సామాజిక కార్యకర్త సావిత్రిబాయి పూలే అని ఆయన అన్నారు. చదువులు అట్టడుగు వర్గాలకు చేర్చడంలో ఆమె ఎనలేని కృషి చేశారని, భారతదేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా పేరు గడించిన సావిత్రిబాయి పూలేను నేడు విద్యార్థిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు, అంజన్ రావు డాక్టర్ కర్ణాకర్, డాక్టర్ చిర్రా రాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : మాత సావిత్రిబాయిపూలే 193వ జయంతి సందర్భంగా కాకతీయ విశ్వ విద్యాలయంలో దూరవిద్య ప్రాంగణంలోని సావిత్రిబాయి విగ్రహానికి బీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కేయూ ఇంచార్జి, హన్మకొండ జిల్లా అధ్యక్షులు బొట్ల మనోహర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఎస్పీ వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద శ్యామ్ హాజరై ముందుగా సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలవేసి నివార్పించారు. అనంతరం మందా శ్యామ్ మాట్లాడు తూ సంఘసంస్కర్త, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని దేశంలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలని ముఖ్యంగా దేశంలో మహిళల కోసం పాఠశాలలు పెట్టి మహిళలకు విద్యనేర్పిన విద్య ప్రదాయని అని ఆమె జయంతి రోజే నిజమైన పఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవాలని అన్నారు. బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేసి బాల్యవివాహాలను నిర్మూలించడంలో క్రియాశీలక పాత్ర పోషించి బాలికలకు చదువు నేర్పిన గొప్ప సంఘసంస్కర్త అని అన్నారు. సావిత్రి బాయి పూలే ఆలోచన విధానాన్ని విద్యార్థులు మేధావులు ముందుకు తీసుకుపోవాలని ఆమె ఆశయా సాధనకై అందరు ముందుకు నడవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఎస్ఎఫ్ సీనియర్ నాయకుడు బొల్లే మధుకర్, బియస్పి వరంగల్ జిల్లా నాయకులు జన్ను భరత్, బోసు రాజేశ్వరి, నీలిమ, స్వేరో రాష్ట్ర నాయకులు మారెపెల్లి మనోజ్ విజయ లక్ష్మి, ప్రకాష్, సుశ్రీత్,తదితరులు పాల్గొన్నారు.

కేయూ ఫార్మసీ కళాశాలలో ...

యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మసికల్ సైన్సెస్ కాకతీయ యూనివర్సిటీ లో సావిత్రిబాయి పూలే సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు సావిత్రిబాయిపూలే ఆచార్య గాదే సమ్మయ్య ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో 193 సావిత్రిబాయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దేవరశెట్టి రజిత,దేవరశెట్టి రజితలు సావిత్రిబాయి పూలే పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేవుని శెట్టి రజిత పటేల్ మాట్లాడుతూ విద్యార్థులు సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఏ విధంగా ఆదర్శవంతంగా తీసుకోవాలన్నారు.

ఐనవోలు : భారతీయ సంఘ సంస్కర్త, తొలి ఉపాధ్యాయిని, రచయిత్రి సావిత్రిబాయి పూలే 193వ పుట్టిన రోజు సందర్భంగా ఉడుత గూడెం ప్రాథమిక పాఠశాలనందు ఆమె జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ బరిగెల ఆరోగ్యం, ఎస్ఎంసి చైర్మన్ తాటికాయల శీను సావిత్రి బాయి చిత్రపటానికి పూలమాలవేసి,ఆమె చేసిన కృషిని కొనియాడారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని సమ్మిభర్త జ్యోతీరావు పూలె ప్రోత్సాహంతో ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి విద్యా వంతురాలై జీవితకాలంలో మొత్తం 52 పాఠశాలలను ప్రారంభించి ఉచిత విద్యనందించిన మొదటి మహిళ ఉపాధ్యాయురాలని ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే పుట్టినరోజు ను మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా కూడా జరు పుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం చుంచుకాల లింగారావు, ఆకులపల్లి రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగం పై ఎంపీడీవోకు ఫిర్యాదు



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నేలపోగుల గ్రామంలో గత పది సంవత్సరాల నుండి గ్రామపంచాయతీలో ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను సర్పంచ్ దూసరి గణపతి దుర్వినియోగం చేశారని ఎంపీటీసీ గుగ్గిళ్ల నర్సయ్య బుధవారం ప్రజా పాలన గ్రామ సభలో ఎంపీడీవో సురేందర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ ఏకగ్రీవం అయిన నాటి నుండి ఈ ఐదు సంవత్సరాల కాలంలో నేలపోగుల గ్రామంలో ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసమని గ్రామపంచాయతీ అకౌంట్లో సుమారుగా 34 లక్షల రూపాయలు ఉండగా అట్టి రూపాయలు సర్పంచ్ అక్రమంగా డ్రా చేశారు. గ్రామంలో అన్ని పనులలో అవకతవకలపై విచారణ జరిపి బాధ్యులైన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

నర్మెట్ట పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన సీపీ అంబర్ కిషోర్ ఝా



నవతెలంగాణ-నర్మెట్ట

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ స్టేషన్‌ని ఆకస్మికంగా సందర్శించి సిబ్బందితో మాట్లాడుతూ విధుల పట్ల పలు సూచనలు ఇస్తూ ప్రజలకు ఎల్లప్పుడూఅందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ జోన్ డీసీపీ సీతారాం, ఏసిపి దేవేందర్ రెడ్డి, నర్మెట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ సాయి రమణ, టౌన్ సీఐ శ్రీనివాస్, ఎస్సై శ్రీకాంత్ సిబ్బంది పాల్గొన్నారు.

నెలల తరబడి పనిచేయని లిఫ్ట్..!

- కలెక్టరేట్‌లో ఇబ్బందులు పడుతున్న జనం, అధికారులు
- బయటకు చెప్పుకోలేని సిబ్బంది



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ జిల్లా కలెక్టరేట్‌లో ఉన్న లిఫ్టుల్లో ప్రధానమైన లిఫ్ట్ నెల రోజులకు పైగా పని చేయకుండా ఉన్నా పట్టించుకునే వారే లేరు. నిత్యం వివిధ సమస్యలపై కలెక్టర్‌తో పాటు ఇతర జిల్లా ఉన్నతాధికారులకు విన్నవించుకునేందుకు వస్తున్న ప్రజలు ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులు నానా ఇబ్బందులు పడుతున్నారు. కలెక్టరేట్లో పనిచేసే అధికారులు, సిబ్బందిలో కూడా ఇతరత్రా అనారోగ్య సమస్యలు ఉన్నప్పటికీ మెట్లు ఎక్కలేక నానా తంటాలు పడుతున్నారు. అక్కడి సిబ్బంది కాబట్టి బయటి వారు ఎవరికి చెప్పుకోలేక లోలోనే బాధపడుతూ విధి నిర్వహణ కోసం మెట్లు ఎక్కుతూ ఎట్టకేలకు కానిస్తున్నారు. ప్రతీ సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్నప్పటికీ అక్కడికి చేరుకోవడానికి కూడా ఈ లిఫ్ట్ అవసరమే. మొదటి అంతస్తులో, రెండో అంతస్తులో ఉన్న ప్రధానమైన శాఖలు సంక్షేమశాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, ఆరోగ్యశాఖ, వ్యవసాయ శాఖ కార్యాలయంతో పాటు ఖజానా కార్యాలయానికి వెళ్లేందుకు కూడా ప్రజలు, ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. కార్యాలయాల్లో అధికారులను, సిబ్బందిని సంప్రదించేందుకు వస్తున్న ప్రజలు ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులు ఇబ్బందులు పడుతున్నా, ఇదంతా తెలిసిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ విషయమై సంప్రదించేందుకు ప్రయత్నించగా అధికారులు ఎవరూ స్పందించలేదు. జిల్లా కలెక్టర్‌తో పాటు ఉన్నతాధికారులంతా వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు గ్రామాలకు తరలి వెళ్తున్న విషయం, మరొక లిఫ్టు అప్పుడప్పుడు పని చేస్తుంది.



జిరాక్స్, ఫోటోలకు అధిక చార్జీ చేస్తే కఠిన చర్యలు : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన జిరాక్స్‌లను, ఫోటోలను అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అటువంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ఐదో రోజు జరుగుతున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. బుధవారం అదనపు కలెక్టర్ పర్మర్ పింకకేశ్ కుమార్‌తో కలిసి అయన బచ్చన్నపేట మండలం కొడవుటూర్, నర్మెట మండలం హనుమంతాపూర్, తరిగొప్పుల మండలం అక్కరాజుపల్లి, చిలుపూరు మండలం కొండాపూర్, లింగంపల్లి గ్రామాల్లో ఆయన ప్రజాపాలన దరఖాస్తు కేంద్రాలను ఆకస్మికంగా తనఖీ చేశారు. కేంద్రానికి వచ్చిన ప్రతీ ఒక్కరి వద్ద నుండి చివరి దరఖాస్తు తీసుకునే వరకు అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. ఆయన వెంట ప్రజాపాలన ప్రత్యేక అధికారులు మత్స్యశాఖ జిల్లా అధికారి బి. నాగులు, పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ నరసయ్య, డబుల్ బెడ్ రూమ్ జిల్లా నోడల్ అధికారి దామోదర్ రావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి రమేష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కోర్నెలియస్, స్థానిక ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు, ప్రజాపాలన ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

ప్రజాపాలన కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

బచ్చన్నపేట : జనగామ జిల్లాలో (ఐదవరోజు) కొనసాగుతున్న ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్‌తో కలిసి బచ్చన్నపేట్ మండలం, కొడవటూర్‌లో బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. దరఖాస్తులను ఎలా నింపుతున్నారు అనే వివరాలు తెలుసుకున్నారు. దరఖాస్తుదారులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.



ప్రజలు దరఖాస్తు చేసుకోవాలి : సర్పంచ్

తరిగొప్పుల : ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలకు గ్రామ ప్రజలందరూ దరఖాస్తు చేసుకోవాలని గ్రామ సర్పంచ్ అమీర్ శెట్టి వీరేందర్ అన్నారు. మండల పరిధిలోని అక్కరాజుపల్లి గ్రామంలో ప్రజా పాలన గ్రామసభ సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించి ఆరు గ్యారెంటీ పథకాల దరఖాస్తులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ శివలింగయ్య సందర్శించి ప్రజా పాలన గ్రామసభ పనితీరును మండల పరిధిలోని అక్కరాజుపల్లి, బోత్తలపర్రె గ్రామాల్లో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దరఖాస్తుదారులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా స్వీకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, కార్యదర్శి అమరేందర్‌రెడ్డి, ప్రజాపాలన అధికారులు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు చిలువేరి సంపత్, గ్రామశాఖ అధ్యక్షుడు గాలి రాజు, యూత్ అధ్యక్షుడు శ్రావణ్ రెడ్డి, గోరంతల వీరన్న, పలుచని రమేష్, కనకచారి, బ్రహ్మచారి, రమేష్ పాల్గొన్నారు.

పరిష్కారానికి ప్రజా పాలన : రంగాచారి



పాలకుర్తి : ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టిందని పాలకుర్తి నియోజకవర్గ అధికారి,జిల్లాపంచాయతీ అధికారి రంగాచారి తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని శాతాపురం, దుబ్బ తండ ఎస్సి, మైలారం, హరిజన కాలనీ, మంచుప్పుల గ్రామాలలో ప్రజా పాలన గ్రామసభలను నిర్వహించారు. దుబ్బతండా ఎస్సిలో చేపట్టిన ప్రజా పాలన గ్రామసభలో రంగాచారి దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా రంగాచారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆరోగ్యారెంటీలను అమలు చేసేందుకే ఆరోగ్యారెంటీ ఇలా అభయహస్తం దరఖాస్తులను ప్రజా పాలనలో స్వీకరిస్తున్నామని తెలిపారు. దరఖాస్తుదారులు అందజేసే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ప్రజా పాలన నిర్వహణలో నిర్లక్ష్యం చేయరాదన్నారు. ఈనెల6వరకు ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, డిఆర్‌డిఓ మొగులప్ప, మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారిని జయంతి, కొండల్ రెడ్డి, ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్, తహసిల్దార్ తీరందాస్ వెంకటేశం, ఎంపీఓ రవికుమార్, సర్పంచులు భూక్య యాకూబ్ నాయక్, పసులది సుశీల వెంకటేష్, బుర్క కుమారస్వామి, బొమ్మగాని కొమురయ్య, లకృతి, ఉప సర్పంచులు బానోతు కిషన్ నాయక్, మారుజోడు



సంతోష్, పంచాయతీ కార్యదర్శులు గూడు రమ్య, కామెడీ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

తప్పులు లేకుండా చూసుకోవాలి : అదనపు కలెక్టర్ సువాసిని

లింగాలఘనపురం : ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించే దరఖాస్తులను తప్పులు లేకుండా చూసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సువాసిని అన్నారు. బుధవారం మండలంలోని నేలపోగుల గ్రామంలో సర్పంచ్ దూసరి గణపతి అధ్యక్షత వహించిన గ్రామ సభ దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడారు డాటా నమోదు చేయాల్సి ఉంటుందనిదరఖాస్తులలో ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. మండల కేంద్రంలో సర్పంచ్ విజయమనోహర్ అధ్యక్షత వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నేలపోగులలో 473, మండల కేంద్రంలో 925దరఖాస్తులు వచ్చాయి అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి లత, ఎంపిటిసి భిక్షపతి, నర్సయ్య, ఎంపిడివో సురేందర్, ఎంపిఓ మల్లికార్జున్, అధికారులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు పట్టాలివ్వాలి

- సీపీఎం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

మండలంలోని మంచుప్పుల గ్రామ దళితుల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు వెంటనే పట్టాలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య కోరారు. బుధవారం పాలకుర్తి మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలు విషయాలు వారి దృష్టికి తీసుకెళ్లారు. 1993 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వగా ఇండ్లు నిర్మించుకునే స్థోమత లేక వారు ఆ భూమిని చదును చేసుకుంటున్నారు. ఇంతలోనే ఆ భూమిలో అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించింది. ఆ ఇండ్లు మాకు కావాలని, స్థలం కావాలని గత రెండు సంవత్సరాల నుండి సీపీఎం ఆధ్వర్యంలో ఆ గ్రామ దళితులు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వం చొరవ తీసుకొని వారు నివసిస్తున్న ఇండ్లకు వెంటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాణాల వెంకన్న, పడమటింటి ఐలయ్య, మహేష్, కాకర్ల ప్రవీణ్, గోగుల సోమ నరసయ్య, బాణాల యాకమ్మ, కాకర్ల లక్ష్మి, గోగుల బుచ్చమ్మ, పి.యాకమ్మ, మాధవి, ఎల్లమ్మ, స్వరూప, ఎల్లయ్య, బిక్షం, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలి

- ఎంపీపీ రడపాక సుదర్శన్

నవతెలంగాణ-జఫర్‌గడ్

ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల్లో లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని ఎంపీపీ రడపాక సుదర్శన్ ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని తమ్మడపల్లి ఐ గ్రామంలో బుధవారం ప్రజాపాలన అభయహస్తం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రజలందరూ ప్రజాపాలన దరఖాస్తులను దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తులు ప్రజలందరికీ అందేలా అధికారులు చొరవ తీసుకోవాలని తెలిపారు. ప్రతీ దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి రసీదు లబ్దిదారునికి ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు ఏలాంటి అసౌకర్యాలు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఇల్లందుల బేబీ శ్రీనివాస్, సర్పంచ్ అనిత సుధాకర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

పూలే అవార్డు అందుకున్న విమల



నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని రామవరం గ్రామానికి చెందిన బాల్నే విమల బుధవారం జ్యోతిబాపూలే అవార్డును విద్యాశాఖ బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బూర వెంకటేశం చేతుల మీదుగా అందుకున్నారు. జనవరి 3 జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవార్డుల ప్రధానోత్సవంలో విమల ప్రిన్సిపల్ సెక్రెటరీ వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర వయోజన విద్య స్టేట్ డైరెక్టర్ బండి సాయన్న చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. విమల ఓ విద్య సంస్థలో పారితోషికంతో పనిచేస్తూ ఇంటి వద్ద ఏలాంటి లాభం లేకుండా చుట్టుపక్క పిల్లలకు తరగతులు బోధిస్తుండడం శుభపరిణామంగా గుర్తించిన బీసీ సంక్షేమ శాఖ విమలను జ్యోతి బాపూలే అవార్డుకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా విమల మాట్లాడుతూ వివిధ కార్యక్రమాలపట్ల జ్యోతి బాపూలే విధానాలను అనుసరించాలని ఇందుకు నన్ను గుర్తించినందుకు బీసీ సంక్షేమ సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు.

ది లీడర్ 2024 అవార్డు గ్రహీతగా సతీష్

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



తెలంగాణ బీసీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్లో నియోజక వర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కొలిపాక సతీష్‌కు అత్యంత అరుదైన గౌరవ పురస్కారం ది లీడర్-2024 సత్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా సతీష్‌ను స్థానిక నాయకులు, గ్రామస్థులు పలువురు అభినందించారు.

ఆదాయం ఉన్నా... వసతుల్లేవ్..?!



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

గత 35 ఏళ్ల క్రితం తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఏర్పడ్డ పాలకుర్తి సంత ప్రస్తుతం సమస్యల్లో కొట్టు మిట్టాడుతుంది. పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఉన్న ఈసంత చుట్టూ ఉన్న నాలుగు మండలాలకు కేంద్రంగా ఉంటుంది. ప్రతీ సోమవారం జరిగే సంతకు చుట్టూర పలు గ్రామాల నుండి వేల సంఖ్యలో జనం వస్తుంటారు. సంత రోజున కోళ్ళ, మేకలు, పశువులు, కూరగాయలు, బట్టలు ఇతరత్రా రూపాల్లో లక్షల్లో వ్యాపారం జరుగుతూ ఉంటుంది. జనగామ జిల్లాలో నవాబుపేట తర్వాత రెండవ అతిపెద్ద సంతగా పాలకుర్తి ప్రాముఖ్యతను సంతరించుకున్నది. అంగడి ద్వారా ప్రతీ సంవత్సరం గ్రామపంచాయతీకి మేకలు, గొర్రెలు, పశువులరహదారి తై బజార్ ద్వారా గ్రామపంచాయతీకి దాదాపు 32 లక్షల వరకు ఆదాయం సమకూరుతుంది. దాదాపు 25 సంవత్సరాల క్రితం నాబార్డ్ నిధులతో నిర్మించిన రేకుల షెడ్డు నేటికీ శిథిలావస్థలో ఉన్నను మరమ్మతు కొరకు పట్టించుకున్న దాఖలాలు లేవని సంతలోని వ్యాపారస్తులు, సంతకు వచ్చే ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నూతన షెడ్ నిర్మాణానికి నిధులు మంజూరు : కపిలవాయి వెంకటేశ్వర చారి, గ్రామపంచాయతీ కార్యదర్శి, పాలకుర్తి



సంతలో కొత్త శెడ్ల నిర్మాణానికి జెడ్పీటీసీ అభివృద్ధి నిధుల నుంచి వెచ్చించి నిర్మించనున్నాము. పనులు ప్రారంభమయ్యాయని మరికొన్ని రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు.

14 లక్షలు నిధులు మంజూరు : పోగు శ్రీనివాస్ కాంట్రాక్టర్



జెడ్పీటీసీ నిధుల నుండి 14లక్షల రూపాయలు మంజూరయ్యాయి. బేస్మెంట్ పనులు పూర్తయ్యాయి. కొద్ది రోజుల్లో షెడ్డు నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని కాంట్రాక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

షెడ్డు కట్టించాలి : గుగులోతు రంగమ్మ, కూరగాయల వ్యాపారి



ఎండకు, వర్షానికి ఇబ్బంది అవుతుంది. అడ్డా పన్ను 50 రూపాయలు చెల్లిస్తున్నాము. షెడ్ల నిర్మాణం చేసినట్లయితే వ్యాపారం చేసుకొనుటకు అనుకూలంగా ఉంటుంది.

వర్షం వస్తే ఇబ్బంది అవుతుంది : రోడ్డ లలిత, కూరగాయల వ్యాపారి



వర్షం వచ్చినప్పుడు ఇబ్బంది అవుతుంది. షెడ్డు నిర్మాణం చేయాలి. నీళ్ల సౌకర్యం లేదు.

ఎండి పాషా, అల్లం వ్యాపారి



మంచినీళ్ళు, నీడ సౌకర్యం లేదు. మరుగుదొడ్ల సౌకర్యం లేక మహిళలు చాలా ఇబ్బంది పడుతున్నారు.

చిన్నపెల్లి లక్ష్మి, గాజుల వ్యాపారి



మొదలు పెట్టిన షెడ్డు నిర్మాణం పూర్తి చేయాలి. నేను 30 సంవత్సరాల నుండి వస్తున్నాను. అంగడి స్థలం ఆక్రమణకు గురవుతుంది. లైట్ల సౌకర్యం, నీళ్ల సౌకర్యం కల్పించాలి.



విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

- మోకు దెబ్బ రాష్ట్ర కన్వీనర్ యాకయ్య

నవతెలంగాణ-పాలకుర్తి

లక్ష్య సాధన కోసం విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర కన్వీనర్ మొలుగూరి యాకయ్య విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. ఎన్నారై, ప్రముఖ కార్డియాలజిస్ట్, సామాజిక సేవలో తనదైన ముద్ర వేసిన హనుమాండ్ల రాజేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకల సందర్భంగా, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని బుధవారం మండలంలోని చెన్నూరు ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులను బహుకరించారు. ఈ సందర్భంగా యాకయ్య మాట్లాడుతూ సామాజిక సేవ కు పర్యాయపదంగా నిలిచిన అనుమాండ్ల కుటుంబం నుంచి వారి కోడలు యశస్విని రెడ్డి పాలకుర్తి ఎమ్మెల్యే గా గెలవడం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు.సామాజిక సేవద్వారా మహిళా విద్యను ప్రోత్సహించిన సావిత్రీబా పూలే జయంతి కూడా ఇదే రోజు కావడం యాదృచ్చికమే అయినా సమాజ సేవకు ఎంతో కృషి చేశారని తెలిపారు. ప్రతి ఒక్కరూ సామాజిక సేవకు ఝాన్సీ రెడ్డి రాజేందర్ రెడ్డిని ఆదర్శంగా తీసుకుని, సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, చెన్నూరు గ్రామ ఉపసర్పంచ్ ఆకారపు ఉపేందర్, కాంగ్రెస్ చెన్నూర్ గ్రామ అధ్యక్షులు పుస్కురి వెంగళరావు, పాలకుర్తి యూత్ మండల అధ్యక్షులు మదాసు హరీష్ గౌడ్, ఎస్కే సాదిక్, స్కూలు మాజీ చైర్మన్ ఆలకుంట్ల నరసయ్య, రావుల బిక్షపతి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సావిత్రి బాయి పూలే ఆశయాలను కొనసాగిద్దాం

- ఐద్వా జిల్లా వర్కింగ్ అధ్యక్షురాలు చీర రజిత

నవతెలంగాణ-జనగామ

అట్టడుగు వర్గాల జీవితాలలో విజ్ఞానాన్ని నింపడానికి సావిత్రిబాయి పూలే విశేష కృషి చేసిన ఆమె ఆశయాలను కొనసాగిద్దామని ఐద్వా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చీర రజిత అన్నారు. బుధవారం జనగామ పట్టణంలో ఐదో వార్డ్ ఏసీ రెడ్డి నగర్‌లో సావిత్రిబాయి పూలే సభను ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పందిళ్ళ కళ్యాణి అధ్యక్షత వహించగా చీర రజిత మాట్లాడుతూ అట్టడుగు వర్గాల జీవితాల్లో విజ్ఞానాన్ని నింపడానికి సర్వస్వం త్యాగం చేసిన దంపతులు జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే వారి విశేష కృషి వల్ల నేడు ఈ సమాజంలో ప్రతీ ఒక్కరు అక్షరాలు నేర్చుకోగలుగుతున్నారు. మహిళలను ఐక్యం చేసి ఉద్యమాలు చేపట్టి ఆడవాళ్లువంటింట్లో ఉండడం కాదు మగవాడితో సమానం అనే నినాదంతో మహిళలను ముందుకు నడిపినటువంటి ఘనత సావిత్రిబాయి పూలేకు ఉందన్నారు.కాబట్టి రాబోయే రోజులలో భావిత రాల మహిళలు సావిత్రిబాయి పూలే ధైర్యాన్ని పునికి పుచ్చుకొని వారి అడుగుజాడల్లో నడవాలని మహిళలకు పిలుపు



నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు బూడిది అంజమ్మ, ఐద్వా నాయకులు లింగాల సుగుణ, పసిలాది ఎల్లమ్మ, బిట్ల లక్ష్మి, సుంచు ప్రభావతి, బొల్లం ప్రశాంతి, మేడ సుగుణ, నాగిళ్ల పద్మ, మారబోయి లక్ష్మి సత్తిని, సుకన్య, కంతి పుష్ప తదితరులు పాల్గొన్నారు.

జఫర్‌గడ్ : మండలంలోని తమ్మడపల్లి జి గ్రామంలో ఐద్వా జిల్లా కార్యదర్శి ఎండి షబానా ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షబానా మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళా హక్కుల కోసం పోరాటం చేసిందని, ప్రపంచానికి ఆదర్శ మూర్తి అని, సమాజంలో అణగారిన వర్గాల మహిళలకు చదువు నేర్పించి విద్యతోనే మహిళా సాధికారత అని తన జీవితాన్ని సమాజం కోసం త్యాగం చేశారన్నారు. మహిళలు చదువుకోవాని విద్యావంతులు కావాలని పాఠశాలలు ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పునూతల ఎల్లమ్మ, ఉప్పునూతల యశోద, దర్మల యాదమ్మ, దర్మల రమ, వేల్పుల పద్మ, రాపర్తి యాక లక్ష్మి, ఉప్పునూతల హైమావతి, ఉమా, వడ్లకొండ రజిత తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో సావిత్రి పూలే భాయ్ జయంతి

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల స్వేరోస్ స్టూడెంట్స్ యూనియన్ జనగాం జిల్లా అధ్యక్షులు మాదారపు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. గురుపూజోత్సవ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువాతో సన్మానించారు. వారు మాట్లాడుతూ అవరోధాలను ఆటంకాలను ఎదుర్కొంటూ ముందడుగు వేసిన ధైర్యశాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జెట్టి రవికుమార్, శ్రీకాంత్, వంగల కుమార్, ఎడ్ల సందీప్, దార సందీప్ కుమార్, జీడి అభిషేక్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘనపురం : సావిత్రిబాయి పూలే అందరికీ ఆదర్శనీయురాలని బండ్లగూడ సర్పంచి కాటం విజయలక్ష్మి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోసావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ ఏర్పాటు చేసిన సమావేశం మండలాధ్యక్షులు భాస్కర్



అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బండ్ల గూడెం గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి మాట్లాడుతూ ఆడవారికి చదువు అవసరం లేదన్న రోజుల్లో మహిళల కొరకు ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా మండలంలోని మహిళా ఉపాధ్యాయులు కే.కృష్ణవేణి, ఎస్ఏ, జెడ్పి హెచ్ఎస్ కుందారం ఆర్ సుమతి, ఎల్ పి, జెడ్పిహెచ్ఎస్ లింగాల ఘనపూర్ ఎల్. అన్నపూర్ణ, ఎస్ఓ, కేజీబీవీ లింగాలఘనపూర్, ఎం. మాధవి, ఎస్జిటి, ఎంపియుపిఎస్ నేలపోగులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి విష్ణుమూర్తి, టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.చంద్రశేఖర రావు, ఆకుల శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి జి.కృష్ణ, మండల బాధ్యులు నవీన్, లక్ష్మణ్ గౌడ్, ఎలిజబెత్, ఆర్.భాగ్యలక్ష్మి, ఎల్.పద్మజ, మార్తా, ఇంచార్జ్ హెచ్ఎం రాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

- అంబులెన్స్, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

ఎన్నారై, ప్రముఖ కార్డియాలజిస్ట్ హనుమాండ్ల రాజేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, రాజేందర్‌రెడ్డి, రాజా రామ్మోహన్ రెడ్డిలు కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. రాజేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రాజేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకల సందర్భంగా పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్‌ను బహుకరించారు. అంబులెన్స్‌తో పాటు ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా యశస్విని రెడ్డి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జన్మదినం రోజున రాజేందర్ రెడ్డి పుట్టిన రోజు కావడం ఆనందంగా ఉందన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు రక్తదానం ఉపయోగపడుతుందని, రక్తదానం చేసిన ప్రతీ ఒక్కరిని అభినందించారు. అంతకు ముందు మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డితో పాటు ఝాన్సీ రెడ్డిని, రాజేందర్‌రెడ్డిని, రాజా రామ్మోహన్ రెడ్డిని కాంగ్రెస్ నాయకులు, వైద్యులు, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు, కాంట్రాక్టర్లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండలాధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, మండల ఇన్చార్జి హనుమాండ్ల తిరుపతిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, నాయకులు పోగు శ్రీనివాస్, మాచర్ల పుల్లయ్య, బొమ్మగాని భాస్కర్ గౌడ్, నలమాస రమేష్ గౌడ్, కమ్మగాని పుష్పలీల నాగన్న గౌడ్, నీరటి చంద్రయ్య, చిలువేరు బాలరాజ్, లావుడియా భాస్కర్ నాయక్, చిలువేరు కృష్ణమూర్తి, బండిపెల్లి మనెమ్మ, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



నవతెలంగాణ
4
మహబూబాబాద్
గురువారం | జనవరి 04, 2024 | www.navatelangana.com

గౌడ కమ్యూనిటీకి 20 లక్షల మంజూరు : గౌడ సంఘం



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల కేంద్రంలో గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు మండల గౌడ సంఘం విజ్ఞప్తి మేరకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, 20 లక్షల రూపాయలు గౌడ సంఘ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు మంజూరు చేసినట్లు కౌండిన్య గౌడ సంక్షేమ సంఘం మండలాధ్యక్షులు చిర్ర ఏకాంత గౌడ్, ప్రధాన కార్యదర్శి చీకటి వెంకట్రాం నరసయ్య, కోశాధికారి ఊటుకూరి అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ సలహాదారులు చీకటి వేలాద్రి గౌడ్, కన్న యాకయ్య గౌడ్, చింతనూరి వెంకన్న గౌడ్, మొడెం రవీందర్ గౌడ్, వేముల రాజేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ కలెక్టర్‌గా అద్విత్ కుమార్ సింగ్

- శశాంక రంగారెడ్డికి బదిలీ



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా నూతన కలెక్టర్‌గా అద్విత్ కుమార్ సింగ్‌ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపాల్ కార్యదర్శి శాంతి కుమారి ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుత కలెక్టర్ కె.శశాంకను రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేశారు.ఢిల్లీకి చెందిన అద్విత్ కుమార్ సింగ్ 2013 ఐఏఎస్ బ్యాచ్‌కి చెందిన వారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శశాంక 2022 సెప్టెంబర్ 1న బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికలలో కీలకపాత్ర పోషించి నిర్విఘ్నంగా ఎన్నికల నిర్వహణలో సంపూర్ణ పాత్ర పోషించారు. కలెక్టర్ శశాంక ఆకస్మిక బదిలీ రాజకీయ వర్గాలలో చర్చనీయాంశమైంది.

6 గ్యారంటీలను అమలు చేస్తాం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలను ఖచ్చితంగా అమలు చేస్తామని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ అన్నారు. కేసముద్రం మండలంలోని కాట్రపల్లి, బేరువాడ, ఉప్పరపల్లి గ్రామాలలో ప్రజాపాలన అభయ హస్తం కార్యక్రమాలు జరగగా కాట్రపల్లిలో ప్రజల నుంచి ఆరు గ్యారెంటీల కోసం దరఖాస్తులు స్వీకరించారు. బెరువాడ గ్రామపంచాయతీ ఆవరణలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉప్పరపల్లి పాఠశాల ఆవరణలో నిర్వహించిన ప్రజా పాలన అభయస్తం కార్యక్రమంలో ఆరు గ్యారెంటీల కోసం దరఖాస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ 6 గ్యారంటీలను అందిస్తామని సమన్వయం పాటించాలని కోరారు. ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం 100 రోజులలో ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతామన్నారు. ప్రతీ పేదవాడికి అన్ని సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, బెరువాడ సర్పంచ్ ముదిగిరి సాంబయ్య, కాట్రపల్లి సర్పంచ్ జల్లె సైదమ్మ, ఉప్పరపల్లి సర్పంచ్ ఎలబోయిన సారయ్య, మండల నాయకులు బండారు దయాకర్, బండారు వెంకన్న, నూకల వెంకటేశ్వర్లు, చాగంటి రాములు, ఏర్పుల వెంకన్న, అరిగే విజేందర్, డి హెచ్‌ఓ సూర్యనారాయణ, తహసీల్దార్ దామోదర్, ఎంపీడీవో రవీందర్రావు, ప్రజాపాలన ప్రత్యేక అధికారులు గంగాభవాని, పంచాయతీ కార్యదర్శి రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీ గ్రామంలోని సమస్యలను పరిష్కరిస్తాం

- ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్



నవతెలంగాణ-గూడూరు

మట్టేవాడ ఏజెన్సీ గ్రామంలో ఉన్న వారి సమస్యలను పరిష్కరిస్తామని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు. బుధవారం మేట్టేవాడ ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసమే ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. మారుమూల ఏజెన్సీ గ్రామం మట్టేవాడలో పేరుకుపోయిన పలు సమస్యలను తక్షణమే పరిష్కరిస్తానన్నారు. నేలవంచ గ్రామ అసంపూర్తి రోడ్డును వెంటనే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటానని, ఏజెన్సీ గ్రామ ప్రజలకు ఆర్టీసీ బస్సులు పునర్ ప్రారంభిస్తామని, గ్రామంలో సబ్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని సున్నం బట్టి వద్ద చెక్ డాం నిర్మిస్తానని తెలిపారు. మొదటిసారి గ్రామానికి విచ్చేసిన సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ ఎండి కాసిం, సర్పంచ్ ఈసం సంధ్య సూర్యనారాయణ,నోడల్‌ఆఫీసర్ సూర్యనారాయణ, ఎంపీడీవో రోజారాణి,అగ్రికల్చర్‌ఏవో రాకేష్, పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతమైన లక్ష్యం ఏర్పరుచుకుని దానిని సాధించే దిశగా ముందడుగు వేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మామ, ప్రముఖ వైద్య నిపుణులు, ఎన్నారై డాక్టర్ హనుమాండ్ల రాజేందర్ రెడ్డి 67 జన్మదిన వేడుకల సందర్భంగా మండలంలోని చెర్లపాలెం ప్రభుత్వ పాఠశాలలో 6 నుండి 10వ తరగతి వరకు చదువుకున్న మెరిట్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఏర్పాటుచేసిన కేక్‌ను కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిలతో కలిసి కలిసి రాజేందర్ రెడ్డి కట్ చేశారు. అనంతరం మెరిట్ సాధించిన విద్యార్థులకు 50 వేల నగదు ప్రోత్సకాలు పంపిణీ చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే క్రమంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నారని, వారు పడుతున్న కష్టాన్ని పిల్లలు గుర్తించి ఉత్తమంగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. తల్లిదండ్రుల శ్రమకు తగిన గుర్తింపునివ్వాలని పేర్కొన్నారు. అత్త, మామలు ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆశీస్సులతో రాబోయే రోజుల్లో చర్లపాలెం పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దుతానన్నారు. గ్రామానికి చెందిన నరేందర్ రెడ్డి రూ. 10 వేలు, మంజుల రూ.2500 రూపాయలు పాఠశాల అభివృద్ధికి ప్రకటించినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సట్ల నాగలక్ష్మి, ఎంపిటిసి ధర్మారపు కిరణ్, నాయకులు హనుమాండ్ల తిరుపతి రెడ్డి, అనుమాండ్ల నరేందర్ రెడ్డి, పాఠశాల హెచ్‌ఎం బుచ్చయ్య పాల్గొన్నారు.

తుడుందెబ్బ సమావేశం పార్టీ కార్యాలయంలో జరగలేదు : మాధంశెట్టి నాగేశ్వర్‌రావు

నవతెలంగాణ-బయ్యారం

గిరిజనేతర సంఘాల దీక్షలపై తుడుందెబ్బ మండలాధ్యక్షుడు కొర్స నరేష్ ఆధ్వర్యంలో సమావేశం జరిపి గిరిజనేతర సంఘాల దీక్షలపై మాట్లాడినట్లుగా వార్తలు వచ్చాయని, నిన్న వారి పార్టీ కార్యాలయంలో తుడుందెబ్బకు సంబంధించిన ఏలాంటి సమావేశం కాని, కార్యక్రమం కాని జరగలేదని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మైదాన కమిటీ నాయకులు మాదంశెట్టి నాగేశ్వరరావు తెలిపారు. గతంలో తుడుందెబ్బ వారి సంస్థాగత కార్యక్రమం కోసం అడిగితే ఒకటి రెండు సార్లు వారికి అవకాశం ఇచ్చామని, వారు పత్రికలకు పంపించింది పాత ఫైల్ ఫోటో అయి వుంటుంది తప్ప వారి సమావేశం వారి కార్యాలయంలో జరగలేదని, వారి ప్రకటనతో వారి పార్టీకి సంబంధం లేదని స్పష్టం చేశారు. గిరిజన గిరిజనేతర ప్రజల మధ్య సామరస్య పూరిత వాతావరణం నెలకొల్పడానికి వారి పార్టీ కృషి చేసిన విషయం ప్రజలకు తెలుసని, అనవసరమైన వివాదాలకు తావివ్వకుండా సమన్వయంతో వ్యవహరించాలని ఇరువురికి విజ్ఞప్తి చేశారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- మున్సిపల్ కమిషనర్ పి.సరస్వతి



నవతెలంగాణ-తొర్రూరు

ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తామని తొర్రూరు మున్సిపల్ కమిషనర్ పి.సరస్వతి అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 16వార్డుల్లో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించామన్నారు. మొత్తం 612 ప్రజా పాలన దరఖాస్తులు రాగా 72 ఇతర దరఖాస్తులు వచ్చాయన్నారు. దరఖాస్తు ఫారాలను తప్పులు లేకుండా నింపేందుకు ప్రజలకు సిబ్బంది సహకరించాలన్నారు. ప్రజలకు ఏలాంటి సందేహాలున్న మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. మున్సిపల్ మేనేజర్ కట్టా స్వామి, ఏఈ రంజిత్, సిబ్బంది పాల్గొన్నారు.

గురుకుల ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

- ప్రిన్సిపాల్ సునీత



నవతెలంగాణ-మరిపెడ

తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2024-25 సంవత్సరానికి 5వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు నరసింహులపేట గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సునీత తెలిపారు.బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థులు జనవరి 6 వరకు వంద రూపాయల రుసుము చెల్లించి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. ఫిబ్రవరి 11న ప్రవేశ పరీక్ష జరుగుతుందని, అర్హులైన విద్యార్థులందరూ అప్లై చేసుకోవాలని అమె కోరారు. గురుకులల్లో పుస్తకాలు, దుస్తులు, క్రీడలు, ఆహారం, గ్రంథాలయం, అన్ని వసతులతో నాణ్యమైన విద్య అందిస్తుందని ప్రిన్సిపాల్ సునీత వివరించారు. కావున అర్హులైన విద్యార్థులు తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని ఆమె కోరారు.

గ్రామీణ ఉపాధి హామీ చట్టంపై దాడిని వ్యతిరేకించండి

- ఆధార్ ప్రాతిపదికన చెల్లింపులపై సీపీఐ(ఎం) విమర్శ
- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య



నవతెలంగాణ-మహబూబాబాద్

గ్రామీణ ఉపాధి హామీకి ఆధార్‌ను తప్పనిసరి చేయడమంటే ఉపాధి హామీ చట్టంపైనే దాడి చేయడమని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి. నాగయ్య విమర్శించారు. బుధవారం స్థానిక పెరుమాండ్ల జగన్నాథం భవన్లో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం శెట్టి వెంకన్న అధ్యక్షతన జరిగింది. దీనిలో నాగయ్య మాట్లాడుతూ డిమాండ్ ప్రాతిపదికన గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ కల్పించే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంఎస్ఆర్ఈజీఏ) పట్ల మోడీ ప్రభుత్వం ఇటీవల తీసుకున్న చర్యను తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ చర్య కోట్లాది మంది కార్మికుల హక్కును లాగేసుకోవడమేనని పేర్కొంది. పైగా ఆధార్ ప్రాతిపదిక చెల్లింపు వ్యవస్థ (ఏబీపీఎస్)కు గడువు కూడా డిసెంబరు 31తో ముగిసిందన్నారు. ఈ చట్టం కింద ప్రతి గ్రామీణ కార్మికునికి జాబ్ కార్డు హక్కు వుంటుందని, జాబ్ కార్డు కలిగిన ప్రతీ వ్యక్తికి ఏడాదిలో కనీసం వంద రోజులు పని కల్పించాల్సి వుంటుందన్నారు. జాబ్‌కార్డు కలిగిన వారిలో అర్హులైనవారు, అర్హులుకాని వారు అంటూ కేంద్ర ప్రభుత్వం విభజించడానికి పూనుకోవడమే ఈ చట్టాన్ని తొలిగా ఉల్లంఘించినట్లైందన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం, నమోదైన 25.25 కోట్ల మంది కార్మికుల్లో కేవలం 14.35కోట్ల మంది మాత్రమే అర్హులని, 10కోట్ల మందికి పైగా కార్మికులను అనర్హులుగా ప్రకటించారు. ఈ చట్టం ప్రకారం వారికి జాబ్ కార్డు ఉండేందుకు హక్కు ఉందన్నారు. అయినా ఏబీపీఎస్ పొందేందుకు వారు అనర్హులైనందున ఎంఎస్ఆర్ఈజీఎస్ సైట్‌లో పనిచేసే హక్కు నిరాకరించబడింది అని అర్హులుగా ప్రకటించిన 14.35కోట్ల మంది జాబ్ కార్డుదారుల్లోనూ దాదాపు 12.7శాతం మంది అంటే దాదాపు 1.8కోట్ల మందికి ఏబీపీఎస్ లేదన్నారు.అందువల్ల వారు ఎంఎస్ఆర్ఈజీఏలో పనిచేయడానికి అర్హులు కాకుండా పోతున్నారన్నారు. గతంలో ప్రభుత్వం ఆన్‌లైన్ నమోదు వ్యవస్థ విధించింది. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్‌నెట్ వ్యవస్థ సరిగా లేకపోవడంతో పని ప్రదేశాల్లో కార్మికుల హాజరు ఆమోదం పొందలేదన్నారు. ఆన్‌లైన్ నమోదు లేకపోతే వారికి వేతనాల చెల్లింపును నిరాకరిస్తూ వచ్చారని, ఇదంతా చట్టంపై నిర్ద్వంద్వంగా దాడి చేయడమేనని నాగయ్య తీవ్రంగా విమర్శించారు.

ఈ పరిస్థితుల్లో, ఎంఎస్ఆర్ఈజీఏ హామీ కల్పించిన కార్మికుల హక్కులపై ఇది అక్రమంగా దాడి చేయడమేనంటూ ఆయన ఖండించారు. ఆధార్ ప్రాతిపదిక చెల్లింపువ్యవస్థకు తప్పనిసరిగా ముడి పెట్టడాన్ని తక్షణమే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్, కార్యదర్శివర్గ సభ్యులు గుణగంటి రాజన్న, ఆకుల రాజు, సుర్ణపు సోమయ్య, అల్వాల వీరయ్యలు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనేతరుల కబంధ హస్తాల్లో ఆదివాసీల భూములు

- బయ్యారంలో ఎల్టీఆర్ భూపోరాటాలకు సిద్ధం అవ్వండి
- తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఈసం సుధాకర్



నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంగా గిరిజన చట్టాలు సవరించాలని గిరిజనేతరులకు ఏజెన్సీలో హక్కులు కల్పించాలని చేపట్టిన రిలే నిరాహార దీక్షలను ఆదివాసీ హక్కుల పోరాట సమితి తీవ్రంగా ఖండిస్తుందని రాష్ట్ర అధ్యక్షులు ఈసం సుధాకర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వం నుండే ఏజెన్సీ పరిరక్షణకు పలురకాల చట్టాలు వచ్చియున్నయన్నారు. వాటిలో గిరిజనుల భూములను రక్షించాలని, వడ్డీ వ్యాపారాలను నియంత్రించాలని ఉన్న నేటికీ గిరిజనులు దోపిడీకి గురికాబడుతున్నారని పేర్కొన్నారు.గిరిజనేతరుల మూలంగా గిరిజనుల భూములపరాయికరణ మాత్రం రోజు రోజుకు పెరిగిపోతుందని వాపోయారు. దీనిపై ప్రభుత్వాలు తీసుకొచ్చిన కమిటీలు, కమిషన్లు, నివేదికలు అన్ని కూడా గిరిజనేతరుల చేతిలో గిరిజనుల భూములు లక్షల ఎకరాల్లో చట్టాలకు విరుద్ధంగా ఉన్నాయంటూ తేల్చి చెప్పడం జరిగిందన్నారు. ఈ రోజు ఏజెన్సీలో గిరిజనేతరులు శాస్త్రీయతలేని డిమాండ్లతో గిరిజనులకు దక్కాల్సిన లక్షలాది ఎకరాల భూములను కాజేయాలని చూస్తున్నారన్నారు.బయ్యారం మండలంలో గిరిజనేతరుల మూలంగా నష్టపోయిన భూములను ఒక్కొక్కటిగా వెలికితీయాలనీ పిలుపు నిచ్చారు. మండలంలోని అల్లిగూడెం పంచాయితీలో బొల్లి వీరాస్వామి తండ్రి వెంకటనర్సుకు చెందిన ఎల్టీఆర్ కేస్ నెంబర్. 13/2015/బిఆర్ఎమ్, సర్వే నెంబర్ 80/2 యొక్క విస్తీర్ణం ఎకరాలు 8.9 గుంటల భూమిని గిరిజనేతరుల చెరనుండి విముక్తిపరిచిఅట్టి భూమి హక్కుదారుడైన ఆదివాసీ కోయ గిరిజనుడికి అప్పజెప్పలని తుడుందెబ్బ రాష్ట్ర కమిటీ పిలుపు నిస్తుందన్నారు. ఇట్టి భూమిలోని ఎకరాలు 3.25 గుంటల్లో గిరిజనేతరులు చట్ట విరుద్ధంగా ఇళ్లు నిర్మించుకొన్నారని అన్నారు. మిగిలిన ఎకరాలు 4.24 గుంటల్లో వ్యవసాయం చేస్తున్నారన్నారు. దీనిపై 2015 సంవత్సరంలో ఎల్టీఆర్ కేసు నమోదు అయ్యిందని, కోర్టు తీర్పు ప్రకారం గిరిజనుడికి న్యాయం జరిగిన బయ్యారం తహశీల్దార్ ఇట్టి భూమినీ పంచనామా చేసి అప్పజెప్పడంలో నిర్లక్ష్యం చూపుతున్నారన్నారు. గిరిజనేతరులు అధికారులను రాజకీయ ఒత్తిళ్లతో ప్రలోభాలకు గురిచేసి ఎల్టీఆర్ కేసులు గిరిజనులకు స్వాధీనపరచకుండా అడ్డుకుంటున్నారన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్, ఆర్డీవోలకు పలుమార్లు ఫిర్యాదు చేసిన న్యాయం దక్కకపోగా రాష్ట్ర హైకోర్టులో అప్పీల్ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర హైకోర్టు గిరిజన చట్టాలను ఉల్లంఘించిన గిరిజనేతరులను మొత్తం ఖాళీ చేయించాలని తీర్పును చెప్పడం జరిగిందని, దీనిపై తుడుందెబ్బ రాష్ట్ర కమిటీ భూపోరాటానికి సిద్ధమైందని, హైకోర్టు తీర్పు ప్రకారం మా భూములను మేము స్వాధీనం చేసుకొనుటకు అల్లిగూడెం బయలుదేరానున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈసం వెంకటేశ్వర్లు, తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి పడిగ నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి తాటి మధు, మండలాధ్యక్షులు కోర్స నరేష్, నాయకులు కోటేశ్వరరావు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆరు గ్యారెంటీలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పెద్దవంగర

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య, జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్ అన్నారు. మండలంలోని అవుతాపురం, పోచంపల్లి, కొరిపల్లి, వడ్డెకొత్తపల్లి గ్రామాల సర్పంచులు సలిదండి మంజుల సుధాకర్, సుధగాని యాదలక్ష్మి మనోహర్, గాజుల శోభ ప్రసాద్ రావు, నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వీరంగటి మహేందర్, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డితో కలిసి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజాపాలన అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై ఏర్పాటు చేసిన ఆయా కౌంటర్లలో దరఖాస్తులు అందజేయాలని సూచించారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేరేలా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఈలు యాకూబ్ పాషా, దయాకర్, ఎంపీఓ సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు ఎర్ర సబిత వెంకన్న, మండల కోఆప్షన్ సభ్యులు ఎండీ ముజీబుద్దీన్, ఉపసర్పంచ్ ఉట్ల వీరారెడ్డి, ఆరుట్ల వెంకట్ రెడ్డి, ఎడ్ల చిరంజీవి, సీసీలు సుధాకర్, పద్మ, సుజాత, హెల్త్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 8న సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా సర్వసభ్య సమావేశం ఈ నెల 8న మధ్యాహ్నం 2.30 గంటలకు నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి రమాదేవి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజా పరిషత్, మహబూబాబాద్ కార్యాలయంలో ఈ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నందున అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని ఆ ప్రకటనలో కోరారు.

నాణ్యమైన విత్తనాలతోనే దిగుబడి సాధ్యం

- తానంచర్ల ఎంపీటీసీ సభ్యుడు గుగులోతు రమేష్ నాయక్

నవతెలంగాణ- మరిపెడ

నాణ్యమైన విత్తనాలతోనే పంట అధిగ దిగుబడి వచ్చి రైతుకు లాభం చేకూరుతుందని తానంచర్ల ఎంపీటీసీ సభ్యులు గుగులోతురమేష్ నాయక్ అన్నారు. మండలంలోని తానంచర్ల రెవెన్యూ పరిధిలోని కోమటికుంటతండాకు చెందిన మిర్చి రైతు గుగులోతు కాశీరామ్ తన 3ఎకరాల వ్యవసాయ క్షేత్రంలో సౌత్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారి సాధిక-333 మిర్చి సీడ్స్‌ను కొనుగోలు చేసి సాగు చేసుకున్నారు. ఏపుగా పెరిగి విపరీతంగా కాపు కాసిన ఇట్టి మిర్చితోటను కంపెనీ నిర్వాహకులతో కలిసి ఎంపీటీసీ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ రమేష్ నాయక్ మాట్లాడుతూ పంట మార్పిడి చేయడంతో పాటు నాణ్యమైన విత్తనాలు సాగుచేస్తేనే రైతులు లాభాలు ఆర్జించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో సౌత్ఇండియా ఎండీ రామకృష్ణ, రైతులు పాపులాల్, గుగులోతు మోహన్, గుగులోతు రెడ్డి, బానోతు నరేష్, నాగనాయక్, జోగయ్య పాల్గొన్నారు.



ఘనంగా హనుమండ్ల రాజేందర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కొడకండ్ల

పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సీ-రాజేందర్‌రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని మండల కేంద్రంలో కాంగ్రెస్ ఉప సర్పంచ్ వనం మోహన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమండ్ల.ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఎన్నో సేవా కార్యాక్రమాలు చేస్తూ ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దారని, ప్రజలకు సాయం చేయాలన్న సంకల్పంతో సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ ఉప్పల సోమయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమరు గొమ్ముల వెంగళరావు, మండల ప్రధాన కార్యదర్శి వలబోజు రమేష్, ఎన్ఎస్‌యూఐ పాలకుర్తి నియోజకవర్గం అధ్యక్షులు హరిగోపాల్, కిసాన్‌సెల్ అధ్యక్షులు జగన్ రెడ్డి, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ బత్తుల వెంకన్న, టౌన్ కో-ఆర్డినేటర్ మనోహర్, యూత్ ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ, నాయిని కనకయ్య, ఎరుకల సైదులు, నర్మెట ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

నర్మెట్ట తహసీల్దార్‌గా ఎమ్.మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ-నర్మెట్ట

మండల తహసీల్దార్‌గా ఎమ్.మహిపాల్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. నర్మెట్ట తహశీల్దార్‌గా పనిచేసిన ఎమ్. వెంకన్న జనగామ జిల్లాలోని జనగామకు బదిలీ అయ్యారు. ఎమ్.మహిపాల్ రెడ్డి తాహసీల్దారుగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పలువురు రెవెన్యూ అధికారులు, సిబ్బంది, మండలాధికారులు, ప్రజాప్రతినిధులు నాయకులు పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు. మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ గత కొంతకాలంగా జనగామ బాధ్యతలు నిర్వహించానని ఇప్పుడు నర్మెట్ట మండలంలో ప్రజలకు అందుబాటులో ఉండి రెవెన్యూ ప్రజా సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెడతానని తెలిపారు..

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన రాజయ్య 44 అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. ఎస్సై మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తిమ్మపేట గ్రామానికి చెందిన రాజయ్య మామిడి తోటలో కూలి పని చేస్తూ ఉండేవాడని, మామిడి తోట యజమాని ఘన్పూర్‌కు రావడంతో ఆయనను తీసుకువచ్చేందుకు ద్విచక్ర వాహనంపై ఘనపూర్‌కు వెళుతుండగా ప్రమాదవశాత్తు బైకు అదుపుతప్పి కింద పడడంతో తలకు తీవ్రంగా గాయాలయ్యాయి. దీనిని గమనించిన ఇదే గ్రామానికి చెందిన వ్యక్తి వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో వారు వెంటనే చికిత్స నిమిత్తం ఎంజీఎం తరలించగా, ఎం జెమ్ చికిత్స పొందుతూ మరణించినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

శవంతో రోడ్డు పై ధర్నా



నవతెలంగాణ-లింగాలగణపురం

మండలం వడిచర్ల పెట్రోల్ పంపు వద్ద నిన్న రాత్రి ట్రాక్టర్‌ను టూ వీలర్ ఢీకొని మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలానికి చెందిన కేలోత్ నరేష్ అక్కడికక్కడే మృతి చెందారు. ఆక్సిడెంట్‌కు సంబంధించిన కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిర్వహించి బుధవారం బాడీని వారి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ ప్రవీణ్ తెలిపారు. ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని పటేల్‌గూడెంలోని నేషనల్ హైవేపై శవంతో వాహనదారులకు వారి రాకపోకలకు అడ్డుపడగా వారిపై కేసు నమోదు చేశారు. న్యూసెన్స్, రవాణా చట్టం కింద ఇద్దరితో పాటు మరి కొంత మంది పై కేసు న మోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

తాటిచెట్టు పై నుండి పడి గీత కార్మికుడి మృతి

నవతెలంగాణ-పాలకుర్తి

తాటి చెట్టు పైనుండి పడి గీతా కార్మికులు మృతి చెందిన సంఘటన బుధవారం సాయంత్రం మండలంలోని దర్దేపల్లిలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం దర్దేపల్లి గ్రామానికి చెందిన గిరగాని యాకయ్య (47) వృత్తిరీత్యా తాటి చెట్టు ఎక్కి కల్లు గీసే క్రమంలో ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుండి కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. మృతి చెందిన యాకయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మూల వెంకటేశ్వర్లు గౌడ్, జనగామ జిల్లా అధ్యక్షులు తాళ్ల సోమనారాయణ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి గిరగాని సమ్మయ్య గౌడ్, మండలాధ్యక్షుడు పోలిశెట్టి వెంకన్న గౌడ్, తదితరులు కోరారు. 10లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.

సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి : సేవాలాల్ గోర్ సేన డిమాండ్

నవతెలంగాణ-పాలకుర్తి



సేవాలాల్ జయంతిని పురస్కరించుకుని ఫిబ్రవరి 15న రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని సేవాలాల్ గోర్ సేన జనగామ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సేవాలాల్ గోర్ సేన జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సేవాలాల్ గోర్ సేన జిల్లా అధ్యక్షుడు లావుడియా అనిల్ మాట్లాడుతూ గత ప్రభుత్వం గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించింది తప్ప సెలవు దినంగా ప్రకటించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గిరిజనులు 60 లక్షల జనాభాతో ఉన్నారని, ఫిబ్రవరి 15న సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించుకుంటారని తెలిపారు. ప్రభుత్వం గిరిజనుల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఫిబ్రవరి 15న సెలవు దినంగా ప్రకటించాలని, లేనిపక్షంలో ఆందోళనలు చేపడుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వాంకుడోత్ అనిత, జిల్లా నాయకులు బానోతు సుమన్, లావుడియా తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వంగపల్లి పరశురాములు ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. సావిత్రిభాయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జన్ను విజయకుమార్ మాట్లాడుతూ... బాలికల విద్య స్త్రీల సమానత్వం కోసం ఉపాధ్యాయురాలుగా ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. కళాశాల వృక్షశాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ రజిత మాట్లాడారు. సావిత్రిబాయి పూలే చేసిన సంఘ సంస్కరణలు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ రాజు, రమేష్, మున్నయ్య, రాజేందర్, రవీందర్, అస్రా మాధురి, మహేష్, ఇమ్రాన్ నాన్ టీచింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



పారదర్శకంగా భూ సర్వే నిర్వహణ : కలెక్టర్

నవతెలంగాణ-గణపురం

రామప్ప చెరువు నుంచి ఘనపూర్ చెరువు ఆయకట్టు నిర్మాణానికి పారదర్శకంగా భూ సర్వే ప్రక్రియ చేపడతామని, ఏ ఒక్క రైతుకు నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం రామప్ప చెరువు నుంచి ఘనపూర్ చెరువు ఆయకట్టు నిర్మాణానికి నీటిపారుదల శాఖ అధికారులతో బుద్ధారం వ్యవసాయ భూ సేకరణ నమూనాను పరిశీలించారు. భూ సర్వే పై రైతులకు ఉన్న అపోహలను నివృత్తి చేశారు. జె చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల పథకం ఫీడర్ ఛానల్ రామప్ప చెరువు నుంచి ఘనపూర్ చెరువుకు 2.6కిమీ వద్ద అందించడం వల్ల మరింత వ్యవసాయ భూమి సాగులోకి వస్తుందని అన్నారు. దీని కోసం 7ఎకరాల24 గుంటల భూమి వరకు అవసరం అవుతుందన్నారు. ప్రాజెక్టును రైతులకు అతి తక్కువ నష్టంతో నిర్మించేందుకు, ప్రాజెక్టు నిర్మాణంలో ఎవరు భూమి ఎంత పోతుందో, ప్రత్యామ్నాయ మార్గాలు ఏమైనా ఉన్నాయో తెలుసుకోవడానికి భూ సర్వే చేయాల్సి ఉంటుందని అన్నారు. దానికి రైతులు సహకరించాలని కోరారు. ప్రస్తుతం భూ సర్వే మాత్రమే జరుగుతుందని ఏ రైతు దగ్గర నుంచి భూసేకరణ చేయడం లేదని, తాను జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న తర్వాత సింగరేణి వివిధ ప్రాజెక్టుల కోసం 2 వేల ఎకరాలకు పైగా భూ సేకరణ నిర్వహించామని అన్నారు. రైతు ప్రతి సమస్యను పరిష్కరించిన తర్వాతే భూ సేకరణ పూర్తి చేస్తామని అన్నారు. రైతులెవ్వరు అపోహలు పెట్టుకోవద్దని తెలిపారు. రైతుల అభ్యంతరాలను ప్రభుత్వానికి తెలియజేస్తామని, జరిగే భూ సర్వే ప్రక్రియ మొత్తం వీడియో రికార్డింగ్ చేస్తామని, ప్రభుత్వ అధికారులే సర్వే నిర్వహిస్తారని అన్నారు. రెండు వైపుల సర్వే నిర్వహిస్తామని, భూ సర్వే ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరుగుతుందని పేర్కొన్నారు. భూ సేకరణ చట్టం 2016 ప్రకారం రైతులకు సంపూర్ణ పరిహారం అందజేసిన తర్వాతే భూములను సేకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డిసిఎల్ ఏ డాక్టర్ నారాయణ, తాసిల్దార్లు సతీష్, ఐబీడీఈ బసవ ప్రసాద్ గౌడ్, వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, సర్పంచ్ గండ్ర ఆగంరావు పాల్గొన్నారు.

జిల్లాలో టాటా ట్రస్ట్ సభ్యుల పర్యటన : కలెక్టర్

నవతెలంగాణ - ములుగు



ములుగు జిల్లాలో టాటా ట్రస్ట్ సభ్యులు బుధవారం జిల్లాలో పర్యటించారు. హైదరాబాద్ కేంద్రం నుండి విచ్చేసిన టాటా ట్రస్ట్ సభ్యులకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తన చాంబర్‌లో ములుగు జిల్లా గ్రామాల పరిస్థితుల గురించి వివరించారు. అనంతరం జిల్లాలో టాటా ట్రస్ట్ సభ్యులు మదన్ పల్లి, జగన్నపేట, గోవిందరావుపేట గ్రామాలలోని అంగన్‌వాడీ కేంద్రాలను, పశు వైద్యశాలలను సందర్శించి పరిశీలించి స్థానిక గ్రామస్తులతో మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రా లకు నూతన భవనాలు, మరికొన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు మౌలిక సదు పాయాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. వెటర్నరీ డిపార్ట్‌మెంట్ విషయంలో ములుగు జిల్లాలో ఎన్‌డిడిపి యూనిట్ ఏర్పాటు చేసే దిశలో టాటా ట్రస్ట్ సభ్యులు మాట్లాడారు. వాటికి సంబంధించిన పూర్తి వివరాలు అందించాలని సం బంధిత అధికారులను కోరారు. జిల్లాలో పలు అభివృద్ధి పనులను టాటా ట్రస్ట్ త్వరలోనే ప్రారంభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టాటా గ్రూప్ సభ్యులు రీజనల్ మేనేజర్ భగీరథ గొప్, మధుసూదన్‌రావు, వెంకట్‌రావు, జిల్లా సంక్షేమశాఖ అధికారి ప్రేమలత, జిల్లా పశు వైద్య అధికారి విజయ భాస్కర్, సీడీపీఓ మల్లీశ్వరి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులు దరఖాస్తు చేసుకోవాలి : అదనపు కలెక్టర్

నవతెలంగాణ-గోవిందరావుపేట



ఆరు గ్యారంటీల అమలుకు చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్(లోకల్ బాడీస్) పి శ్రీజ అన్నారు. బుధవారం గోవిందరావుపేట మండలంలోని మోట్లగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని సందర్శించి పలు సూచనలిచ్చారు. దరఖాస్తుదారులు ముందస్తుగానే తమ దరఖాస్తును నింపి దరఖాస్తుల స్వీకరణ కౌంటర్లలో అందించాలన్నారు. జనవరి 6, 2024 వరకు పని దినాల్లో ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రజాపాలన సభలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు ఫారంతో పాటు ఆధార్, రేషన్ కార్డుల జిరాక్స్ ప్రతులు జతపరచాలని అన్నారు. దరఖాస్తుదారునికి తప్పనిసరిగా రశీదు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలి : తహసీల్దార్

నవతెలంగాణ-గోవిందరావుపేట

సంక్షేమ పథకాలను వినియో గించుకోవాలని తహసీల్దార్ అల్లం రాజకుమార్ అన్నారు. బుధవారం మండలంలోని మచ్చాపూర్ స్కూల్ ఆవరణలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమాన్ని మచ్చాపూర్ సర్పంచ్ రేగురి రవీందర్‌రెడ్డి గోవిం దరావుపేట తహసీల్దార్ అల్లం రాజకుమార్ ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించి విజయవంతం చేసేలా సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లెంకల రమేష్, పంచాయతీ కార్యదర్శి స్వాతి, జంపాల ప్రభాకర్, వంగరి ప్రభాకర్, నరసయ్య, కుమ్మరికుంట్ల చిన్న స్వామి, గుమ్మడి సుశీల, కుమ్మరి కుంట్ల రాజయ్య, కుమ్మరికుంట్ల మల్లయ్య, పృథ్వీరాజ్ ఉట్ల, దూడపాక రాజేందర్, ఏపూరి మల్లారెడ్డి, సదానందం తదితరులు పాల్గొన్నారు.



ప్రజా గొంతుక 'నవతెలంగాణ' దినపత్రిక

- ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలవాలి
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
- 2024 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజా గొంతుక నవతెలంగాణ దినపత్రిక అని, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తూ విశిష్ట కథనాలు అందించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నవతెలంగాణ 2024 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించి, విలేకరులకు, ప్రజాప్రతినిధులకు పాఠకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పత్రికలో ఉన్నది ఉన్నట్టుగా వార్తలు రాసే ఏకైక పత్రిక నవతెలంగాణ దినపత్రిక అని అన్నారు. ప్రతి నిత్యం ప్రజా సమస్యలు వెలికితీసే దినపత్రిక అని కొనియాడారు. నిజాన్ని నిర్భయంగా రాయడంలో నవతెలంగాణ ముందుంటుందని అన్నారు. కార్మిక, కర్షక, శ్రామిక, రైతుల, పేదల, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నవతెలంగాణ పత్రిక నిరంతరం కషి చేయాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యలను వెలికితీస్తూ సమస్యల పరిష్కారంలో తన వంతు పాత్ర పోషిస్తున్న నవతెలంగాణ పత్రిక ప్రజల పత్రికని కొనియాడారు. నవతెలంగాణ తన దైన ఒరవడిలో వార్తలను ప్రచురిస్తూ అందరి మన్ననలను పొందుతుందన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళడమే కాకుండా ప్రజా సమస్యలను ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలవాలని సూచించారు.గత ఏడాది మంచి చెడులను మరచి కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని. నవతెలంగాణ పత్రిక ప్రజల మన్ననలు పొందుతూ, మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎర్రం సతీష్ కుమార్, భూపాలపల్లి టౌన్ రిపోర్టర్ పుల్ల సజన్, మున్సిపల్ కమిషనర్ కే అనిల్ కుమార్, మునిసిపల్ కౌన్సిలర్లు ముంజాల రవీందర్ గౌడ్, తొట్ల సంపత్, సర్పంచుల ఫోరం చిట్యాల మండల అధ్యక్షుడు కామీడీ రత్నాకర్ రెడ్డి, నవాబుపేట సర్పంచ్ కసిరెడ్డి సాయిసుధా రత్నాకర్ రెడ్డి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షుడు తోట రంజిత్ లతోపాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి

అణగారిన వర్గాల అభివద్దే ప్రభుత్వ ధ్యేయం అని,నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివద్ధి చేయడమే ప్రధాన లక్ష్యమని, పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం భూపాలపల్లి మండలంలోని భూ మోరంచపల్లిలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారుల నుండి గ్యారంటీ పథకాల దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని నెరవేర్చేందుకు ముందుకు సాగుతుందన్నారు. ఆరు గ్యారంటీల పథకంలో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీని 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. మిగతా పథకాలను అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని ముందుకు తీసుకువచ్చిందన్నారు. ఈ మేరకు అధికారులు ప్రజల వద్దకు వెళ్లి గ్రామ గ్రామాన ఆరు గ్యారంటీల పథకం దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని చెప్పారు. ఈ పథకాలతో పేదలందరికీ తగు న్యాయం జరుగుతుందని తెలిపారు. అణగారిన వర్గాల అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని, రానున్న రోజుల్లో వికలాంగులకు రూ.6000 పింఛన్, మహిళలకు రూ.2500, రైతుబంధు రూ.15000 అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం చేపట్టేవే ప్రతి పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా పంచాయతీ అధికారి ఆశలత, ఎంపీడీవో అనిల్‌కుమార్, సర్పంచ్ లకిడే కమల వెంకన్న, కాంగ్రెస్ నాయకులు చాడ రఘునాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

గణపురం : అనగారిన వర్గాల సంక్షేమ అబివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని దీంతో 6 గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తూ సంతకం చేయడం జరిగిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గణపురం మండలం చేల్పూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమాన్ని బుధవారం ఎమ్మెల్యే సందర్శించారు దరఖా స్తుల స్వీకరణలో భాగంగా ప్రజలకు అందిస్తున్న సేవలను ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడారు. అంచలంచలుగా 100 రోజులలో 6 గ్యారెంటీ హామీల్లో మిగిలినవి ప్రారంభించి అమలు చేసి



తీరుతామని అన్నారు. కొందరు రాజకీయ ఆలోచనతో ఎప్పుడు ప్రారంభిస్తారని ప్రజలను అపోహలకు గురి చేస్తున్నారని అన్నారు. 200 యూనిట్ల లోపు కరెంటు వాడుకున్న వినియోగదారులకు ఉచిత కరెంటు పథకం అమలు చేస్తామని అన్నారు. దళిత గిరిజన వాడలలో కరెంటు మీటర్ల లేవని ఆందోళన చెందవద్దని అవసరమైతే మీటర్లు ఇప్పించి ఉచిత కరెంటు పథకం అమలు చేసి తీరుతామని అన్నారు. ఎంపీపీ కావాటి రజిత రవీందర్, వైస్ ఎంపీపీ అశోక్, ఎంపీటీసీ సుధర్మ మలహల్‌రావు, మండల స్పెషల్ ఆఫీసర్ పురుషోత్తం తాసిల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో అరుంధతి పంచా యతీ కార్యదర్శి హరిచంద్రరెడ్డి, నాయకులు వెంకన్న పాల్గొన్నారు.

పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం...

రేగొండ : నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యమని, పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం రేగొండ, గోరికొత్త పల్లి మండలలోని జగ్గయ్యపేట, రంగయ్య పల్లి, రెపాక గ్రామాల్లో బుధవారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభల కార్యక్రమంలో భూపాల పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరయ్యారు. లబ్ధిదారుల నుండి ఆరు గ్యారంటీ పథకాల దరఖాస్తులను స్వీకరించారు. రానున్న రోజుల్లో రేగొండ, గోరికొత్త పల్లి మండలాలను అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని తెలిపారు. నిజాయతీగా ఒక్క రూపాయి కూడ లంచం తీసుకోకుండా హాస్పటల్ విషయంలో ముప్పై ఏళ్లగా మీ సేవకుడిగా పని చేశానని అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు తీర్చుకుంటు సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని అన్నారు. వడ్ల కొనుగోళ్లలోనూ అవినీతిని అరికట్టి, రైతుల వద్ద ఎలాంటి దోపిడీ లేకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలులో ఎవరైనా అవినీతి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధరణిని రద్దుచేసి, భూమాత అందు





బాటులోకి తెస్తామని అన్నారు. అర్హులైన రైతులకు పట్టాలు అందజేసి, రైతుబంధు, రైతు బీమా వర్తించేలా కృషి చేస్తామన్నారు. మండల ప్రత్యేక అధికారి సామ్యూల్, ఎంపీడీఓ సురేందర్, తహశీల్దార్లు సత్యనారాయణ స్వామి, రవికుమార్, ఏవో వాసుదేవరెడ్డి, ఎంపీపీ పున్నం లక్ష్మి రవి, జడ్పీటీసీ సాయిని విజయ, సర్పంచులు పాతపెల్లి సంతోష్, దగ్గు సంధ్య, పోనగంటి తిరుపతి, ఎంపీటీసీలు ధుగ్యాల సునీత రాజేశ్వరరావు, గంట గోపాల్, శనిగరపు వెంకన్న, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నర్సయ్య, నాయకులు బండి మహేందర్, పుల్లూరు బాబురావు, పత్తి ప్రభాకర్, పట్టేం శంకర్, బండారి దేవేందర్, గుటోజు కిష్టయ్యా, ముడుతాన పల్లి శంకర్, పత్తి తిరుపతి, పొనుగోటి వీరబ్రహ్మం, గుల్ల తిరుపతి, నాంసాని రాంబాబు, లెంకలపెల్లీ రవి, గంటే మహిపాల్, వావిలాల రమేష్, ఓడ్డాల రాజు, మోరె నరేష్, ఆసాల కిషన్ రావు, బానోత్ రవీందర్, చంద్రమౌళి, సాంబయ్య, థామస్, సదానందం ముల్కనూరి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

చిట్యాల : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సమ్మక్క సారక్క హెరిటేజ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రీడా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని ఆటలను ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడాకారులకు అత్యున్నత స్థానం కల్పిస్తుందని అన్నారు. క్రీడాకారులు తమ నైపుణ్యాలు పెంచుకునేందుకు ఇలాంటి క్రీడలు మంచి అవకాశమన్నారు.క్రీడల్లో రాణించిన వారికి అత్యుత్తమ పురస్కారాలు అందించందుకు కృషి చేస్తానని తెలిపారు. రాబోయే రోజుల్లో క్రీడాకారులకు డిఎంఎఫ్టీ నిధుల నుండి ప్లేగ్రౌండ్స్‌కు సహకారం అందించే విధంగా స్టేడియం ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం సరదాగా కొద్దిసేపు విద్యార్థులతో కబడ్డీ ఆడారు. క్రీడాకారులతో పరిచయం చేసుకున్నారు. ఎంఈఓ రఘుపతి, సర్పంచి పూర్ణచంద్రరావు, ఎంపీటీసీలు అనిల్, కట్కూరి పద్మా నరేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, జిల్లా నాయకులు మధు వంశీకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, గంగాధర్ రవి, రాజమౌళి, యూత్ ఉపాధ్యక్షులు అల్లకొండ కుమార్, స్థానిక ఎంపీటీసీ లు కో ఆప్షన్ సభ్యులు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాల కార్మిక నిర్మూలనకు పాటుపడాలి

రేగొండ : బాల కార్మిక నిర్మూలనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం జగ్గయ్యపేట గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమానికి హాజరై ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో బాల కార్మికులను నిర్మూలిద్దాం.. పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం అనే వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఎక్కడైనా బాల కార్మికులుగా ఉంటే బాల కార్మికుల నిర్మూలన శాఖకు ఫిర్యాదు చేయాలని అన్నారు. పనిలో ఉన్న బాల కార్మికులను బడిలో చేర్పిం చాలని సూచించారు. గ్రామస్థాయిలో బాల సంరక్షణ కమిటీలను మండల స్థాయిలో మండల బాల సంరక్షణ కమిటీలను బలోపేతం చేయాలని సూచించారు. బాల కార్మికులు లేని గ్రామాలుగా తీర్చిదిద్దాలని అన్నారు. అనంతరం పీయూ మేనేజర్ అక్కల రమేష్, క్షేత్ర సిబ్బంది గజ్జల దీప, లాంసాని రమాదేవి లు ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావును సన్మానించారు. ఎంపీపీ పున్నం లక్ష్మి రవి, జెడ్పిటిసి సాయిని విజయ, స్పెషల్ ఆఫీసర్ సామ్యూల్, ఎంపీడీవో జి సురేందర్, ఏవో వాసుదేవరెడ్డి, తహసిల్దార్ రవికుమార్, గ్రామ సర్పంచ్ పాతపల్లి సంతోష్ తది తరులు పాల్గొన్నారు.

సామాజిక విప్లవ మూర్తి సావిత్రిబాయి పూలే

- ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు

నవతెలంగాణ-భూపాలపల్లి

సామాజిక విప్లవ మూర్తి సావిత్రిబాయి పూలే అని ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి విజయలక్ష్మి ప్రీతి అన్నారు. బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని మల్లు స్వరాజ్యం స్మారక భవనంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 3వేల ఏండ్ల మనస్మృతి మానసిక విషమ చట్టాల మాటున దేశంలో మెజార్టీ ప్రజలకు సకల హక్కులు నిషేధం. ద్వితీయ శ్రేణి పౌరులుగా అణిచివేతకు గురైన ఓ మహిళ, నాగరికపు సమాజాన్ని నిర్మించడానికి నానా కష్టాలు అవమానాలు భరించిందన్నారు. శూద్రులు మహిళలకు అశ్పృష్యులకు విద్యా అనే ఆయుధాన్ని అందించిందన్నారు. నేడు ద్రౌపతి ముర్ము అయోధ్య రామమందిర భూమి పూజకు ఒక గిరిజన వితంతువు అని ఆహ్వానించలేదన్నారు. అత్యున్నత అతిధులకే జరిగిన వివక్షలను దేశమంతా చూస్తోందన్నారు. నేటి పాలకులు ప్రైవేటు యూనివర్సిటీలు విద్యాసంస్థలు నెలకొల్పి పేద విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో 86 కుల దురంకరా హత్యలు జరిగాయని తెలిపారు. సావిత్రిబాయి పూలే లక్ష్యాలు ఆశయాలను ఆచరించాలనుకునే ప్రతి ఒక్కరూ ఆమె జీవితాన్ని అధ్యయనం చేయాలన్నారు. సావిత్రిబాయి పూలే లక్ష్యాల సాధనకు నేటి యువత పాటుపడాలని కోరారు. గాట రజిత, ఆకుదారి రజిత,రజిని,వసంతలక్ష్మి, రాజేశ్వరి, భారత అక్క, జ్ఞానేశ్వరి, అనసూయ,ఉషారాణి,పిట్టల లక్ష్మి,చిలుక ఆరోగ్యం, గడ్డం ప్రవళిక, బండి ఇంద్ర, గడ్డం సుమలత, వనక్క, గడ్డం రవళి తదితరులు పాల్గొన్నారు.





ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో

భూపాలపల్లి టౌన్ : చదువు తల్లి సావిత్రిబాయి పూలే 193వ జయంతిని పురస్కరించుకుని బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్ఎంహెచ్ బాలికల హాస్టల్ లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు కుమార్ మాట్లాడుతూ... దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే చదువుకొని దేశం కోసం సమాజ అభివృద్ధికి, మహిళల హక్కుల కోసం పోరాటం చేసిందని కొనియాడారు. నాటి రోజుల్లో మహిళలు కేవలం ఇంటి పనులకు వంట గదికే పరిమితమయ్యారని, మహిళల హక్కుల కోసం వారి చదువు కోసం పోరాడారని గుర్తు చేశారు. నేటి తరం మహిళలందరూ సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకుని రానున్న రోజుల్లో మహిళల హక్కుల కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కమల్ శ్రీకాంత్, కర్ణాకర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ కథనానికి స్పందన..

- కస్తూరిబ్బా గాంధీ ఆశ్రమ పాటశాలను తనిఖీ నిర్వహించిన
- భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు
- మౌలిక వసతులు,మెనూ పై ఆరా

నవతెలంగాణ-మల్హర్‌రావు

డిసెంబర్ 30న నవ తెలంగాణ దినపత్రిక రంగారెడ్డి మెయిన్ పేజీలో ప్రచురించిన కష్టాల్లో కస్తూరిబ్బా గాంధీ విద్యార్థులు అనే కథనానికి ఎట్టకేలకు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేస్ మిశ్రా స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు



బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మండలంలోని దుబ్బపేట గ్రామపరిదిలో ఉన్న కస్తూరిబ్బా గాంధీ ఆశ్రమ పాటశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యత భోజనం,విద్య బోధన, తాగునీరు, సిసి కెమెరాలు, ఆర్వో ప్లాంట్,ఉపాధ్యాయుల,విద్యార్థుల బయోమెట్రిక్ హాజరు, వంట గది,తరగతుల గదులు,స్టోర్ రూమ్,మరుగుదొడ్లు, పాఠశాల ఆవరణ తదితర మౌలిక వసతులపై అరా తీశారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్య అందించాలని పాఠశాల ఎస్ఓను ఆదేశించారు. విధులపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని ఉపాధ్యాయులను,సిబ్బందిని హెచ్చరించారు. బోధన, భోజనం, సౌకర్యాలపై బాలికలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సరితా,పాఠశాల ఎస్ఓ వెన్నెల, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-మంగపేట

ఆరు గ్యారెంటీ పథకాల అభయహస్తం అమలులో భాగంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోంది. బుధవారం మండలంలోని నరసింహసాగర్, బోరునర్సాపురం, కమలాపురం, చెరుపల్లి తదితర గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణ కొనసాగింది. బోరునర్సాపురం గ్రామంలో ఎంపిఓ మమత ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు.





కల్వర్టు పనులను పనులను పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ -ములుగు

మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర ఏర్పాట్లలో భాగంగా బుదవారం వివిఐపి పార్కింగ్ వద్ద కల్వర్టు నిర్మాణ పనులు, వెంగలాపూర్, చింతల్ వద్ద పార్కింగ్ స్థలం చదును చేయు పనులు, కొత్తూరు ఊరాట్టం వైపు జంపన్న వాగులో ఓపెన్ వెల్, పూడిక తీత పనులను ఐటిడిఎ పిఓ అంకిత్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పి శ్రీజతో కలసి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్, ఆర్‌డబ్లుఎస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈఈ పంచాయితీ రాజ్ అజయ్ కుమార్, డిపిఓ వెంకయ్య, ఏపీవో వసంతరావు, తదితరులు పాల్గొన్నారు.



హక్కుల కోసం పోరాడిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రి భాయి పూలే

నవతెలంగాణ-చిట్యాల

సమాజంలో అందరికీ విద్యను అందించేందుకు కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ విద్యను అందిస్తు, హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప సంఘసంస్కర్త మహిళా చైతన్య మూర్తి సావిత్రి భాయి పూలే అని ఏవైఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పుల్ల మల్లయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆమె ఫోటోకు పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవై ఎస్ నాయకులు మాట్లాడుతూ మనువాద మనుస్మృతి బావజాలంతో బానిసలుగా చూస్తున్న ఆడబిడ్డలకు చదువు ద్వారా వారి జీవితాల్లో వెలుగులు నింపిన సావిత్రి భాయి పూలే, మహాత్మా జ్యోతిరావు పూలేలు అని కొనియాడారు. అంటరాని తనం మూఢనమ్మకాలు కుల వ్యవస్థ నిరాక్షరాస్యత ఎక్కువగా ఉండేదని తెలిపారు. వారి ఆశయాలను నేటి తరం కొనసాగించాలని కోరారు. అంబేద్కర్ యువజన సంఘం నాయకులు సరిగొమ్ముల రాజేందర్, ఏకు అయిలయ్య, గుర్రపు రాజమౌళి, గురుకుంట్ల కిరణ్, కనకం తిరుపతి, అల్లకొండ కుమార్, కట్కూరి శ్రీనివాస్, కట్కూరి మొగిలి, గుర్రం చందు తదితరులు పాల్గొన్నారు.



ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ...

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి పట్టణంలోని రావినారాయణరెడ్డి భవన్‌లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే 193వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసఫ్ సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళు అర్పించారు. అనంతరం జోసెఫ్ మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలుగా పేరు పొందొడజన్నారు. సంఘసంస్కర్త అయినా జ్యోతిరావు పూలేను వివాహం చేసుకొని తన భర్త సహాయంతో చదువుకొని ఎంతో వేలమంది మహిళకు చదువు నేర్పిన ఘనత సావిత్రిబాయి పూలేది అని కొనియాడారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా, సతీసహగమనానికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేశారని, వితంతు వివాహాలను ప్రోత్సహించారని అన్నారు. సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని కోరారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు రాజకుమార్, సామ్యూల్, రమేష్,వెంకటేష్, రమ్య, శ్రావణి లావణ్య పాల్గొన్నారు.



మహాముత్తారంలో సావిత్రిబాయి పూలే జయంతి

నవతెలంగాణ -మహాముత్తారం

తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి జనవరి 3న మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించాలని రక్షణ సోషల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవి అన్నారు. బుధవారం మహాముత్తారంలో మండలంలో రక్షణ సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతిని నిర్వహించారు ఈ పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన సావిత్రి బాయ్ పూలే రచయితగా, విద్యాదాయినిగా, సంఘ సంస్కర్తగా పోరాటం చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణిగా కీర్తి గడించారని రమాదేవి కొనియాడారు.



చదువుల తల్లి సావిత్రిబాబు పూలే : ఎమ్మార్పీఎస్

నవతెలంగాణ-మల్హర్‌రావు

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే ని మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కేశారపు నరేశ్ మాదిగ అన్నారు. పూలే 194వ జయంతి వేడుకలు పురస్కరించుకుని మండల కేంద్రమైన తాడిచెర్ల పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఇందారపు ప్రభాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మండల కేంద్రమైన కాంగ్రెస్ పార్టీ తాడిచెర్ల గ్రామ శాఖ అధ్యక్షులు కేసారపు చంద్రయ్య, బూడిద రాజా, సమ్మయ్య నారమల్ల రంజిత్ ఇందారపు, శ్రీను, అక్కపాక శంకర్, తాండ్ర శంకర్ కుంటాల రాకేష్, మారుపాక దేవేందర్, కాసిపేట రాజయ్య, హేమంత్ పాల్గొన్నారు.

రాములోరి అక్షింతల శోభాయాత్ర

నవతెలంగాణ- కోల్‌బెల్ట్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం అయోధ్య నుండి వచ్చిన శ్రీరాముని అక్షింతల శోభాయాత్ర జరిగింది. మెయిన్ రోడ్డు లోని హెచ్ పి పెట్రోల్ బంక్ దగ్గర నుండి హనుమాన్ టెంపుల్ వరకు శోభాయాత్ర కొనసాగింది. శోభాయాత్రలో శ్రీరాముని భక్తులు మెయిన్ రోడ్డు లోని ప్రతి దుకాణం తిరుగుతూ అక్షింతలు పంచారు. అది శోభాయ మానంగా జరిగిన యాత్రలో తమ వంతు బాధ్యతగా మాల ధారణ చేసిన అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

ఉత్తమ మహిళ ఉద్యోగులకు

గోల్డ్ మెడల్స్, ప్రశంసా పత్రాలు ప్రదానం

నవతెలంగాణ-మల్హర్‌రావు

అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రిజిస్ట్రేషన్ నెంబర్ 542. జాతీయ అధ్యక్షురాలు వేముల జ్యోతి, రాష్ట్ర అధ్యక్షులు లింగమల్ల శంకర్,పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కె.వెంకటస్వామి,ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మన్ చేతులమీదుగా కాళేశ్వరం జోన్ మల్హర్ మండలంలో ఉత్తమ మహిళ ఉద్యోగులుగా ఎంపికైన వివిధ శాఖలకు చెందిన 20 మందికి ప్రసంశ పత్రాలు, అవార్డులు పెద్దపల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మదుకర్ చేతుల మీదుగా అందజేసినట్లుగా ఎంపిక కమిటీ సభ్యులు సీనియర్ జర్నలిస్ట్, జాతీయ మానవ హక్కుల మండలి మండల అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్, ఉపాధ్యక్షుడు బండి సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడారు మహానియురాలు సావిత్రీబాయి పూలే 194 జయంతిని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా కేంద్రములోని అమర్‌చంద్ కల్యాణ మండపం జెండా చౌరస్తాలో ప్రశంస పత్రాలు, మెమెంటోలు, గోల్డ్ మెడల్స్, శాలువాలతో ఘనంగా సన్మానాలు, సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర పుస్తకాలు అందజేసినట్లుగా తెలిపారు.

అవార్డులు పొందిన ఉద్యోగులు వీరే..

మండలంలోని వివిధ శాఖలకు సంబంధించిన ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులు పొందిన మహిళ ఉద్యోగుల్లో కొయ్యుర్ పోలీస్ స్టేషన్‌లో



కానిస్టేబుళ్ళుగా విధులు నిర్వహిస్తున్న సుధారాణి, రోజా, సౌజన్య, శిరీష, రమాదేవి, వ్యవసాయ శాఖ నుంచి ఏఈఓలు శిరీష, మనీషా, అనూష, ఐసిడిఎస్ నుంచి అంగన్ వాడి టీచర్లు పద్మ,అన్నపూర్ణ, రమాదేవి,పంచాయతీ కార్యదర్శులు సరితా, వెన్నెల, సునీత, ఆరోగ్యశాఖ నుంచి ఏఎన్ఎంలు సరితా, సాధన, ఆశా కార్యకర్త ఇందారపు రాజేశ్వరి,ఫారెస్టు శాఖ నుంచి బీట్ అధికారులు వనజ,పద్మ,పంచాయతీ రాజ్ నుంచి పారిశుధ్య కార్మికురాలు అక్కపాక ఓదెమ్మ తదితరులు ప్రసంశ పత్రాలు,గోల్డ్ మెడల్స్, మెమేంటోస్, శాలువాలతో ఘన సన్మానం పొందారు.



మాదకద్రవ్యాలతో అనార్థాలు : ఎస్సై

నవతెలంగాణ-మహాదేవపూర్

మాదక ద్రవ్యాల వాడకంతో అనర్థాలు చోటుచేసుకుంటాయని ముఖ్యంగా యువత దీనికి దూరంగా ఉండాలని కాళేశ్వరం ఎస్సై లక్ష్మన్ సూచించారు. బుధవారం స్తానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల పై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యం (డ్రగ్స్) యువత జీవితాలను మత్తులో ముంచేస్తుందని అన్నారు. మాదకద్రవ్యాలు వాడడం వల్ల ఊపిరితిత్తులు మూత్రపిండాలు చెడిపోవడం చెడిపోవడం టీబీ క్యాన్సర్ లాంటి ప్రమాదకర ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు. విద్యార్థులు పాల్గొన్నారు.

పనులు సకాలంలో పూర్తి చేయాలి

ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

అధికారులతో సమీక్ష సమావేశం

నవతెలంగాణ -తాడ్వాయి

మేడారం మహా జాతరకు భక్తుల సౌకర్యార్థం జరిగే అభివద్ధి పనులు నాణ్యతగా, వేగవంతంగా సకాలంలో పూర్తి చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం తాడ్వాయి మండలం మేడారం ఐటీడీఏ గెస్ట్ హౌస్ లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐ టి డి ఎ పి ఓ అంకిత్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పి.శ్రీజ లతో కలిసి, వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం క్షేత్రస్థాయిలో తిరిగి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ మేడారం మహా జాతర సమయం ఆసన్నమైందని నెల 20 రోజులు మాత్రమే ఉన్నదని అధికారులు నాణ్యతగా, పనులు సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అన్నారు. మేడారం మహా జాతరకు సుమారు కోటి 50





లక్షలు భక్తులు వచ్చే అవకాశం ఉందని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ముఖ్యంగా సమ్మక్క సారలమ్మ మహా జాతర ఏర్పాట్లలో భాగంగా పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్, దేవాదాయ శాఖ పనుల పురోగతిపై సమీక్షించారు. మేడారం దర్శనంకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, పార్కింగ్, త్రాగునీరు, పారిశుద్ధం, భక్తులు అమ్మవారిని దర్శించుకునే టప్పుడు క్యూలైనలు తదితర ఏర్పాట్ల పై దిశ నిర్దేశించారు. గత జాతరలోని లోపాలను జరగకుండా ఈ సంవత్సరం మహా జాతరకు మెరుగైన సౌకర్యాలు అందించేలా కషి చేస్తామన్నారు.అనంతరం ఆలయ ప్రాంతంలో ఎండోమెంట్స్ పనులను పరిశీలించారు. మేడారం వద్ద ఆర్డబ్ల్యూఎస్ డార్మిటరీ భవనం వెనుక పూజారులకు గెస్ట్ హౌస్ నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈవో రాజేందర్, పంచాయితీ రాజ్ ఈఈ అజయ్ కుమార్, డిపిఓ వెంకయ్య, ఎంపీడీసీఎల్ డిఈ పులుసం నాగేశ్వరరావు, ఏపీవో వసంతరావు, ఐటీడీఏ ఎస్ ఓ రాజ్ కుమార్, ఎండోమెంట్ డి ఈ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదు... ప్రజాప్రభుత్వం !

పాఠశాల ఆసౌకర్యాలపై మంత్రి దుద్దిళ్ల సీరియస్ !

నవతెలంగాణ-మహాదేవపూర్



మండలంలోని దుబ్బపేట గ్రామంలో ఉన్న కస్తూరిబ్బా గాంధీ ఆశ్రమ పాఠశాల అసౌకర్యాలపై నవతెలంగాణ పత్రికలో వచ్చిన కథనంపై తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు స్పందించారు. ఇటీవల మహాదేవ్ పూర్ మండలంలో ప్రజాపాలనకు హాజరై నేపథ్యంలో ఆయన మాట్లాడారు. భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేస్ మిశ్రాపై సీరియస్ అయినట్లు తెలిసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలా కాదనీ ఇది ప్రజాప్రభుత్వమని, ప్రజాప్రభుత్వంలో ప్రజలు,విద్యార్థులకు కష్టాలు రాకుండా చూడాలని,పాఠశాల సమస్యలపై పూర్తీ నివేదిక తనకు సమర్పించాని ఆదేశించడంతో కలెక్టర్ అదనపు కలెక్టర్‌ను అదేశించి కస్తూరిబ్బా ఆశ్రమ పాఠశాల తనిఖీ నిర్వహించి సమస్యలపై నివేధించాలని అదేశించినట్లుగా తెలుస్తోంది.



నిజమైన ప్రజాపాలన మొదలైంది

జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ లింగమల శారద దుర్గయ్య

నవతెలంగాణ -మహాముత్తారం

తెలంగాణ రాష్ట్రంలో నిజమైన ప్రజా పరిపాలన మొదలైందనీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ జయశంకర్ జిల్లా లింగమల్ల శారద దుర్గయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చినప్పటి నుంచి ప్రజలు అభివృద్ధికి దూరంగా స్వేచ్ఛ లేకుండా ఉన్నారని తెలిపారు. గత పాలకులు ప్రజా సమస్యలు పట్టించుకోలేదని ఆరోపించారు. కనీసం ప్రజలు తమ ఇబ్బందులను వివరించేందుకు, అర్జీలను పెట్టుకునేందుకు అవకాశం కూడా కల్పించలేదన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచే తెలంగాణకు విముక్తి లభించిందన్నారు.ప్రజాపాలనలో భాగంగా ఆరు గ్యారెంటీల అమలుకు లబ్ధిదారుల నుంచి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్ని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల సరితా తిరుపతి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గాదె రవీందర్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఏనుగు రాజేందర్, వేల్పుల శంకర్, పాణి, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ -మహాముత్తారం

మహా ముత్తారం మండల పరిధిలోని నాలుగు గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమం ప్రారంభించి 6గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని మండల పరిషత్ అభివద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు తెలిపారు. బుధవారం యత్నారం లో మండల పరిషత్ అభివద్ధి అధికారి యంపిడిఓ పెద్ది ఆంజనేయులు, సింగారం లో తహసీల్దార్ డి శ్రీనివాసరావు రేగులగూడెం లో పంచాయతీ రాజ్ ఏఈ యం రమేష్ బాబు పోలారం లో వ్యవసాయ శాఖ అధికారి కే సతీష్ లు ముఖ్య మంత్రి సందేశాన్ని ప్రజలకు వినిపించి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించారు. మండల ప్రత్యేక అధికారి శ్రీ వెంకటేశ్వర్ రావు ఈడీ యస్ సి కార్పోరేషన్ భూపాల్ పల్లి సింగారం, రేగులగూడెం గ్రామాలలో పర్యటించి ప్రజా పాలన కార్యక్రమాన్ని పరిశీలించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. జిల్లా ప్రాదేశిక నియోజక సభ్యులు లింగమలల శారద యత్నారం, పోలారం తదితర గ్రామాల్లో పర్యటించి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఇతర ప్రజా ప్రతినిధులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు,అంగన్వాడీ టీచర్లు ఏ.యన్.యం.లు ఆశాలు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి

సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ మలహాల్‌రావు

నవతెలంగాణ-మల్హర్‌రావు

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకెళ్ళుతూ ప్రజా సమస్యల పరిస్కారం కోసం కషి చేయాలని మండల ఎంపిపి చింతలపల్లి మలహల్‌రావు సూచించారు. బుధవారం మండల కేంద్రమైన తాడిచెర్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ఎంపిడిఓ నరసింహమూర్తి నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలో మల్లారం, నాగులమ్మ, లలో మూడు బస్టాండ్స్ మంజూరైనట్లుగా తెలిపారు. నూతనంగా మిషన్ అభియాన్ లో నిర్మాణం చేపట్టిన అంగన్ వాడి కేంద్రాల భవనాలు అసంపూర్తిగా ఉన్నాయని తాగు నీటితోపాటు కనీస సౌకర్యాలు లేవన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీ పథకాల అమలు కోసం చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తుల్లో ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులు తక్కువ సంఖ్యలో పాల్గొనడంపై ఎంపిపి అసంతప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బడితేల స్వరూప రాజయ్య, జెడ్పిటిసి కోమల,ఎంపిటిసి సభ్యులు ఏనుగు నాగరాని లక్ష్మీ నారాయణ,రావుల కల్పన మొగిలి,సర్పంచ్ జగన్ నాయక్,ఎంపిఓ విక్రమ్, ఏపీఓ హరీష్ పాల్గొన్నారు.



దేశంలో మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే : సర్పంచ్ అహ్మద్ పాషా

నవతెలంగాణ - ములుగు

దేశంలో మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని కాశిందేవి పేట సర్పంచ్ అహ్మద్ పాషా అన్నారు. బుధవారం ములుగు మండలం కాశిందేవి పేట గ్రామ పంచాయతీ ఆవరణలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మొదట మహిళ ఉపాధ్యాయురాలు, మహిళలకు మొదటి పాఠశాల స్థాపించిన సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. బాల్యవివాహాలు, మూఢనమ్మకాలకు, సతీసహగమనంకు వ్యతిరేకంగా, వితంతు పునర్వివాహాల కోసరు అసమాన బ్రాహ్మణ వ్యవస్థలకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమం నడిపారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాసిందే పేట కార్యదర్శి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఎంపీడీఓ మృతి

నవతెలంగాణ-మంగపేట



మంగపేట ఎంపిడిఓగా విధులు నిర్వర్తిస్తున్న కర్నాటి శ్రీధర్ (56) గుండెపోటుతో బుధవారం తెల్లవారు జామున హన్మకొండలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో మతిచెందారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 30న మండలంలోని కత్తిగూడెం గ్రామంలో విధులు నిర్వర్తిస్తున్న శ్రీధర్ తీవ్ర అస్వస్థతకు గురికావడంతో చికిత్స నిమిత్తం ఏటూరు నాగారం ఏరియా ఆసుపత్రి తరలించారు. అక్కడి నుండి జిల్లా కేంద్రమైన ములుగు ప్రభుత్వ ఆసపత్రికి తరలించి వైద్యం అందించారు. పరిస్థితిలో మార్పు కనిపించకపోవడంతో మెరుగైన వైద్యం నిమిత్తం హనుమకొండలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడ కోలుకున్న ఎంపిడిఓ శ్రీధర్ బుధవారం తెల్లవారుజామున హఠాత్తుగా గుండెపోటుతో మరణించినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా దహన సంస్కారాల నిమిత్తం మృతదేహాన్ని ఆయన స్వస్థలం ఖమ్మం జిల్లాలోని మధిర కు తరలించినట్లు వెల్లడించారు. మృతుడు కర్నాటి శ్రీధర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా 2021 సంవత్సరం నుండి మండలంలో విధులు నిర్వర్తిస్తున్నాడు. సౌమ్యుడిగా గుర్తింపు పొందిన శ్రీధర్ మరణం పట్ల మండల ప్రజలు అధికారాలు, ప్రజాప్రతినిధులు తీవ్ర ధిగ్ర్భాంతికి గురయ్యారు.



ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

రామన్నగూడెం సర్పంచ్ దొడ్డ కృష్ణ

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలనలో ప్రజలు అందరూ పాల్గొని సకాలంలో దరఖాస్తు చేసుకోవాలని రామన్నగూడెం సర్పంచ్ దొడ్డ కృష్ణ తెలిపారు. ఆరు పథకాల్లో భాగంగా అర్హులైన వారికి పథకాలను వర్తింప చేయడానికి గానూ మండలంలోని రామన్నగూడెంలో బుధవారం అధికారులు ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టారు. మండలంలోని రామన్నగూడెం, ఏటూరునాగారం, శివాపురం, అల్లంవారిఘణపురం, చెల్పాక, చిన్నబోయినపల్లి, కోయగూడ ఎల్లాపురం, ముల్లకట్ట, కొండాయి, రొయ్యూర్, శంకరాజుపల్లి, షాపెల్లి గ్రామాల్లో ప్రజాపాలన నిర్వహించగా 2363 దరఖాస్తులు ఈరోజు వచ్చాయని ఎంపీడీఓ కుమార్ తెలిపారు. ఇప్పటి వరకు మండల వ్యాప్తంగా 8874 దరఖాస్తులు వచ్చాయన్నారు. మిగతా దరఖాస్తులు 1793 వచ్చినట్లు వెల్లడించారు. ఏటూరునాగారం గ్రామ పంచాయతీ పరిధిలోని చింతలపాడు, గంటలకుంట గ్రామాల్లో ఈనెల 5, 6వ తేదీల్లో దరఖాస్తులను అక్కడికి వెళ్లి తీసుకుంటామన్నారు. ఈ దరఖాస్తులను గ్రామాల వారీగా భద్రత పర్చడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ సజన్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు సతీష్, సందీప్, పోలరాజు, రమాదేవి, అంగన్‌వాడీ టీచర్లు, ఐకేపీ సీఏలు, వీఏఓలు, రెవెన్యూ సిబ్బంది గంపల శంకర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
గురువారం | జనవరి 04, 2024 | www.navatelangana.com

ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి



- **కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్**

నవతెలంగాణ - ములుగు

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ప్రజా పాలన పేదల అభివృద్ధి, అభ్యున్నతికోసమేనని, ప్రజలందరూ ప్రజా పాలనలో భాగస్వాములు కావాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రజా పాలన ధరఖాస్తు చేసుకోవాలని, మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతు భరోసా, చేయూత తెలంగాణ ఉద్యమ కారులకై ఏర్పాటు చేసిన ఫారంని నింపి సదరు గ్రామ పంచాయితీలో ఇచ్చి తమకు కావాల్సిన దానిపై టిక్ చేయాలని సూచించారు. ములుగు జిల్లాలోని ప్రతి గ్రామంలోని ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలందరినీ ప్రజా పాలనలో పాల్గొనాలనీ చేయాలని కోరారు.



ఆర్టీఐ రక్షణ వేదిక క్యాలెండర్ ఆవిష్కరణ

- **జయశంకర్, భూపాలపల్లి జిల్లా ఆర్డీఓ రమాదేవి**

నవతెలంగాణ-మల్హర్‌రావు

అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని, జయశంకర్, భూపాలపల్లి జిల్లా ఆర్డీవో రమాదేవి,జిల్లా కార్యాలయంలో బుధవారం సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక 2024క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ అవినీతికి అడ్డుకట్ట వేసేందుకు సమాచార హక్కు చట్టం చట్టాన్ని ఆయుధంగా వినియోగించుకొని ప్రతి ఒక్కరూ అవినీతి నిర్మూలనకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. అవినీతి అక్రమాలను ఎదుర్కొనేందుకు యువత, రైతులు, ప్రజలు సమాచార హక్కు చట్టాన్ని వినియోగించుకొని పేద ప్రజలకు న్యాయం చేసే విధంగా ముందుకు నడవాలని అన్నారు. ఈ చట్టాన్ని దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. స.హ చట్టం,భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ పాలనలో పారదర్శకత అధికారులు జవాబు దారితనం ఉండాలని అన్నారు. ఆర్‌టిఐ జిల్లా ఉపాధ్యక్షులు మండల యుగంధర్‌గౌడ్, పోశయ్య, మలహర్(తాడిచర్ల) మండల అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్, లక్ష్మణ్, చొప్పరి రాజయ్య, రాజు, రమేష్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య రాముడి అక్షింతలు పంపిణీ

నవతెలంగాణ -ములుగు

వెంకటాపూర్ మండలం ఎల్లారెడ్డి పల్లి గ్రామంలో బుధవారం ఇంటింటికి అక్షింతలను పంపిణీ చేశారు. ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన హనుమాన్ భక్తులు గ్రామ పెద్దలు ఉదయం హనుమాన్ దేవాలయానికి చేరుకొని ఆలయాన్ని శుద్ధి చేశారు. అనంతరం అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేద పండితుడు కొలనుపాక సదా శివుడు స్వామి వారి తీర్థప్రసాలను ప్రజలు అంద జేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు గ్రామ పెద్దలు బేతి సతీష్ యాదవ్, బైకని చిన్న రాజయ్య, చింతి రెడ్డి ప్రభాకర్ రెడ్డి, పులి కోటయ్య, బండి శీను ,పుల్యాల రత్నం, మెంతుల వంశీ ,కొలనుపాక సంపత్ ,బండి రంజిత్, బై కాని అచ్యుత్, గంద్రకోట రమేష్, పాల్గొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్

నవతెలంగాణ-రేగొండ

గోరుకొత్తపల్లి మండలంలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో రేగొండ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటిని గడపగడపను తనిఖీలు చేశారు. కార్డెన్ సెర్చ్‌లో ముఖ్యఅతిథిగా భూపాలపల్లి డీఎస్పీ రాములు హాజరై మాట్లాడుతూ.. గ్రామంలో గుడుంబా అమ్మడం గాని తయారుచేయడం గాని, అలాగే గంజాయి, సైబర్ నేరలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో సీసీ కెమెరా ఏర్పాట్లపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, సీసీ కెమెరా ఏర్పాట్లకు గ్రామంలోని ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకరించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో గణపురం, చిట్యాల, మొగుళ్లపల్లి ఎస్సైలు సాంబమూర్తి రమేష్, శ్రీధర్‌తోపాటు 70మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా పాలనలో ప్రజల వద్దకే అధికారులు

- **ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

నవతెలంగాణ-టేకుమట్ల

ప్రజా పాలనలో ప్రజల వద్దకే అధికారులు వచ్చి సమస్యల పరిష్కార దిశగా పనిచేయడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం మండలస్త్రలోని వెంకట్రావు పల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ప్రజా పాలన కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎమ్మెల్యేకు స్థానిక ప్రజా ప్రతినిధులు శాలువాలతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన పేద వర్గాల ప్రజలను అభివృద్ధి చేసేందుకు 6 గ్యారంటీలను అందించాలనే ఉద్దేశంతోనే ప్రజా పాలన కార్యక్రమం తీసుకొచ్చినట్టు చెప్పారు. ఎన్నికల హామీలో ఇచ్చిన 6 గ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతుబంధు పథకం తో పెద్ద పెద్ద భూస్వాములకు, వందల ఎకరాల భూ యజమానులకు లబ్ధి జరిగిందని, వాటిని ఇప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీస్తున్నట్టు తెలిపారు. పార్టీలకు అతీతంగా నిరుపేదలైన అర్హులకు గ్రామ సభలు నిర్వహించి పథకాలను అందిస్తున్నామని అన్నారు. మండలంలో ప్రతి గ్రామంలో భూ సమస్యలు పరిష్కరించడానికి సర్వే చేపడతామని అన్నారు. పట్టాలు రాని రైతులకు సర్వే ఆధారంగా పట్టాలు అందిస్తామన్నారు. ప్రజలకు అవసరమైన దరఖాస్తు ఫారం కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలలోని లబ్ధిదారులకు మంజూరైన 52 కళ్యాణలక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మంజుల, ఎంపీడీవో అనిత, ఎంపీవో సురేష్, జడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ ఐలయ్య, సర్పంచులు గునిగంటి మహేందర్, నందికొండ శోభారాణి మహిపాల్ రెడ్డి, అడగాని లతా రామారావు, చింతలపల్లి విజయ స్వామిరావు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ కథనానికి స్పందన

- **ఎక్సైజ్ అధికారుల ముమ్మర దాడులు**
- **ముగ్గురిపై కేసు నమోదు**

నవతెలంగాణ- తాడ్వాయి

'పల్లెల్లో ఏరులైపాడుతున్న గుడుంబా' అనే శీర్షికన నవతెలంగాణ దినపత్రికలో బుధవారం కథనం ప్రచురితమైంది. దీనికి ఎక్సైజ్ అధికారులు స్పందించి తాడ్వాయి మండలంలోని నార్లాపూర్, రెడ్డిగూడెం, సరిహద్దు మండలం గోవిందరావుపేట మండలంలోని పాపయ్యపల్లి గ్రామాల్లో గుడుంబా స్థావరాలపై సోదాలు నిర్వహించి, దాడులు నిర్వహించారు. తీగ లాగితే డొంక కదిలిన చందంగా డైరెక్టర్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ హైదరాబాద్ కమల హాసన్ రెడ్డి ఆదేశాల మేరకు దీప్తి కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ వరంగల్ డివిజన్ అంజన్ రావు పర్యవేక్షణలో జిల్లా ప్రొఫెషన్ ఎక్సైజ్ అధికారి భూపాలపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రొఫెషన్ ఎక్సైజ్ ములుగు పరిధి తాడ్వాయి మండలం నార్లాపూర్ రెడ్డిగూడెం సరిహద్దు మండలం, గోవిందరావుపేట పాపయ్యపల్లి గ్రామాలలో దాడులు చేపట్టారు. నాటుసారలపై స్టేట్ టాస్క్ ఫోర్స్ హైదరాబాద్, ఎన్ఫోర్స్మెంట్ వరంగల్ డిస్ట్రిక్ట్ టాస్కోర్స్ భూపాల్ పల్లి, ములుగు స్టేషన్ సిబ్బంది విస్తృత దాడులు నిర్వహించారు. 1500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. 15 లీటర్ల నాటు సారా, 10 కిలోల పట్టికను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిషేధిత గుడుంబా తయారీ కోసం ఉపయోగించే ముడి పదార్థాలను బెల్లం, పట్టిక అమ్మిన వారిపై కూడా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడుల్లో స్టేట్ టాస్క్ ఫోర్స్ సీఐ లతీఫ్, డిస్టిక్ టాస్క్ ఫోర్స్ సి ఐ ఆర్ రాజ సమ్మయ్య, ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై ఎం కిషోర్ బాబు, ములుగు ఎక్సైజ్ ఎస్సై ఆర్ రాజన్న మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ- తాడ్వాయి

మండలంలోని గంగారంలో ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ గౌరబోయిన నాగేశ్వరరావు, ఐకెపి ఏపిఎం శ్రీనివాస్ రావు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా ప్రభుత్వం అనుమతి ఇచ్చిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాలకే విక్రయించాలన్నారు. ఏ వన్ గ్రేడ్ వరి ధాన్యానికి కింటాకు రూ. 2203, సీ గ్రేడ్ ధాన్యానికి రూ.2183 మద్దతు ధర నిర్ణయించినట్లు తెలిపారు. రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఐకెపి సిసి నాలి సుజాత, రైతులు గౌరబోయిన బిక్షపతి, తాటి మల్లయ్య, యాలం విక్రమ్, పునెం వేణు, వీరబాబు, చాపల సమ్మయ్య, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు మల్లెల లక్ష్మి, బెల్లంకొండ అరుణ, గ్రూపు సభ్యులు, మహిళలు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాణం తీసిన అక్రమ సంబంధం

నవతెలంగాణ-మహాదేవపూర్

అక్రమ సంబంధం ఓ మహిళ ప్రాణం తీసింది. మహాదేవపూర్ మండలం అంబట్‌పల్లి గ్రామంలో నల్ల అవినాష్‌కు అదే గ్రామానికి చెందిన ఓ మహిళతో అక్రమ సంబంధం ఏర్పడింది. మహిళ భర్త పుట్ట నర్సింహ స్వామి మంగళవారం అదే అవినాష్‌తో గ్రామంలోని అమరేశ్వర ఆలయం వద్ద గొడవకు దిగి గాయపరిచారు. అక్కడి నుండి పారిపోయిన అవినాష్ ఇంటికి చేరుకున్నాడనే అనుమానంతో అతని ఇంటి వద్దకు వెళ్ళగా అవినాష్ తల్లి నల్ల పద్మ అడ్డుపడింది. ఆవేశంతో ఉన్న పుట్ట నరసింహస్వామి పద్మపై కోపం పెంచుకుని ఆమె తలపై తీవ్రంగా కొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందింది. మృతురాలు భర్త భూమయ్య పోలీసులకు సమాచారం అందించడంతో ఘటనాస్థలికి చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజ్ కుమార్ తెలిపారు.

'ఈవో'ను బదిలీ చేయడం సరికాదు

- **మేడారం పూజారుల సంఘం**

నవతెలంగాణ- తాడ్వాయి

మేడారం సమ్మక్క- సారలమ్మ వనదేవతల మహా జాతర ఇంకా సుమారు నెల రోజుల వ్యవధిలోనే ఉంది, కాబట్టి మేడారం ఈవో రాజేంద్రంను బదిలీ చేయాలని వస్తున్న ఊహాగానాలు సరైంది కాదని శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర, మేడారం పూజారుల సంఘం పేర్కొంది. బుధవారం మేడారం ఎండోమెంట్ ఆవరణలో పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో పూజారులు సమావేశం ఏర్పాటు చేశారు. సంఘం అధ్యక్షుడు జగ్గారావు మాట్లాడుతూ మేడారం మహా జాతర పట్టుమని నెల రోజుల వ్యవధి ఉందని, ఈ సమయంలో మేడారం ఈవో రాజేంద్రమును బదిలీ చేయాలని వస్తున్నా ఊహగానాలు సరికాదన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడి, నూతనంగా ఏర్పడ్డ దేవదాయ శాఖ మంత్రి వచ్చి ఇప్పటి వరకు మేడారం వనదేవతల దర్శనానికి రాకపోవడం, పూజారుల సమస్యలు తెలుసుకోకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. ప్రతిసారి మేడారం మహా జాతరకు సీనియర్లైన ఉన్నతాధికారులను నియమించాలని ప్రభుత్వానికి పదేపదే విన్నవించుకుంటున్న, ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో, కొత్త అధికారులతో సమస్యలు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి తరుణంలో ఒక సీనియర్ ఎండోమెంట్ అధికారి నీ బదిలీ చేయడం ఇంతవరకు కరెక్ట్ అని తెలిపారు. నూతన ప్రభుత్వంలోని ఎండోమెంట్‌శాఖ మంత్రి మేడారంలోని సమస్యలు, పూజారుల సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు పూజారుల సంఘం ప్రకటించింది. ఈ కార్యక్రమంలో పూజార్లు సిద్దబోయిన మునిందర్, చంద గోపాల్ రావు, కాక సారయ్య, కాక కిరణ్, పెనక సురేందర్, సిద్దబోయిన మహేష్, సిద్దబోయిన వసంతరావు, పెనక లక్ష్మీనరసు, కుక్కెర పూర్ణచందర్, చంద రఘుపతి, సిద్దబోయిన నితిన్, దెబ్బగట్ల నాగేశ్వరరావు పూజారులు తదితరులు పాల్గొన్నారు.



అధునాతన ప్రెస్టీజ్ స్టోర్ ప్రారంభం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



పోటీ ప్రపంచంలో సమయాన్ని వృధా చేయకుండా సులువైన పద్ధతిలో ఆహార పదార్థాలను తయారు చేసుకునే వెసులుబాటును ప్రెస్టీజ్ కంపెనీ తయారు చేసిందని కంపెనీ ఏఎస్ ఎం.సిద్దార్థ తెలిపారు. హనుమకొండలోని హంటర్ రోడ్ జంక్షన్ లో బుధవారం ప్రెస్టీజ్ స్టోర్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్టోర్ నిర్వాహకుడు కృష్ణమూర్తి, హరి ప్రసాద్‌లు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టోర్ రిప్రెజెంటేటివ్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నగర ప్రజలకు అతి తక్కువ ధరలతో ప్రెస్టీజ్ కంపెనీ అందుబాటులోకి తీసుకు వచ్చిందని ఆయన తెలిపారు. ప్రెస్టీజ్ అధునాతనమైన ఆవిష్కరణలను 27 కేటగిరీలు, ఎనిమిది వందల పైగా ఉత్పత్తులను ఒకే చోట ఆవిష్కృతం చేసి ఆకర్షణీయమైన ఆఫర్లతో నగర ప్రజానీకానికి ఆకట్టుకుంటుందని ఆయన తెలియజేశారు. ఈ సదవకాశాన్ని నగర ప్రజలు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

టీపీటీఎఫ్ నూతన సంవత్సర డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-సుబేదారి



తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయం హనుమకొండలో కలెక్టర్ సిక్తా పట్నాయక్ చేతుల మీదుగా టీపీటీఎఫ్ నూతన డైరీ, కాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది .ఈకార్యక్రమానికి టీపీటీఎఫ్ సీనియర్ నాయకులు బెల్లంకొండ రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్నెబోయిన తిరుపతి, రాష్ట్ర కార్యదర్శి రావుల రమేష్‌లు హాజరై ప్రసంగించారు. గడిచిన సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా టీపీటీఎఫ్ ఉద్యమ కార్యాచరణ మరింత సమర్థవంతంగా నిర్వహించు కొనుటకు జిల్లా, మండల బాధ్యులు ముఖ్య కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి సంఘం యొక్క ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ముత్యాల రఘుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి గొడిశాల సత్యనారాయణ, నాయకులు భీమళ్ళ సారయ్య, చక్రు నాయక్, లకుం భాస్కర్, వీరభద్రం, శంకర్‌రెడ్డి దాస్యం శ్రీరామ్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మౌర్య హాస్పిటల్ ప్రారంభం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హనుమకొండ భీమారంలోని అరుణోదయ డిగ్రీ కాలేజ్ పక్కన శ్రీ మౌర్య హాస్పిటల్‌ను కేయూ సీఐ ఎం.అబ్బయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో 36 సంవత్సరాల అనుభవం ఉన్న ప్రముఖ సీనియర్ జనరల్ ఫిజీషియన్, డయాబెటాలజిస్ట్ డాక్టర్ గుత్తికొండ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో వాళ్ళ పెద్ద కుమారుడు డాక్టర్ గుత్తికొండ మధుకర్ జనరల్ ఫిజీషియన్, డాక్టర్ హిమబిందు జనరల్ సర్జన్, వైద్య సేవలు అందించబడును. ఈసందర్భంగా డాక్టర్ లక్ష్మీనారాయణ డాక్టర్ మధుకర్ కేయూ సీఐ అబ్బయ్యకి శాలువా కప్పి, పూల బొకే పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానించారు. ఈసందర్భంగా గుత్తికొండ త్రిశూల్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో పేద ప్రజలకు అతి తక్కువ అవుట్ పేషంట్ ఇన్ పేషెంట్ ఫీజులతో వైద్య సేవలు అందించబడునని పేర్కొన్నారు. ఈసీజీ, ఇన్‌పేషంట్, అవుట్ పేషెంట్ మెడికల్ ల్యాబ్ సౌకర్యం కలదని ఈఅవకాశాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో డాక్టర్ మధుకర్, డాక్టర్ హిమబిందు, డాక్టర్ లక్ష్మీనారాయణ, సుమిత్, వసంత, సాయినీష్, సుహానా, ఆకతి, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీరామ జన్మభూమి పూజిత అక్షింతల వితరణ కమిటీ మండల అధ్యక్షులుగా చింతకుంట్ల మల్లికార్జున్ ఎన్నిక

నవతెలంగాణ-పర్వతగిరి

శ్రీరామ జన్మభూమి పూజిత అక్షితల వితరణ కమిటీ మండల అధ్యక్షుడుగా పర్వతగిరి గ్రామా నికి చెందిన చింతకుంట్ల మల్లికార్జున్‌ను బుధవారం ఏకగ్రీ వంగా ఎన్నుకున్నట్లు జిల్లా కమిటీ పేర్కొంది. జనవరి 1 నుండి 15వ తేదీ వరకు పర్వతగిరి మండలంలోని ప్రతిగ్రామంలోని ప్రతి కుటుంబానికి శ్రీరామ పూజిత అక్షింతలు వితరణ చేయడం జరుగుతుందని, విశ్వహిందూ పరిషత్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందాల చందర్‌బాబు తెలిపారు. పర్వతగిరి మండలం సమావేశంలో నందాల చందర్‌బాబు మాట్లాడుతూ 22 జనవరి 2024 సోమవారం శుభదినాన అయోధ్య శ్రీరామ జన్మభూమిలో నిర్మిస్తున్న నూతన మందిరంలో క్రింది అంతస్తులోని (గ్రౌండ్ ఫ్లోర్) గర్భగుడిలో శ్రీబాలరాముని నూతన విగ్రహ ప్రాణప్రతిష్ఠ గావించబడుతున్నదని చెప్పారు. మండల ధర్మకర్తలుగా పిన్నింటి సునీల్‌రావు, చింతపట్ల సుభాషిని, జూపిడి రంగారావు, ప్రతాప్‌రెడ్డి, వడ్లకొండ నారాయణపురం సర్పంచ్‌లు అమడగాని రాజుయాదవ్, రామ్మోహన్‌లను నియమించినట్లు ఆయన తెలిపారు.

ప్రజా పాలనతోనే పేదలకు పథకాలు అమలు



నవతెలంగాణ-పర్వతగిరి

ప్రజాపాలన తోనే పేదలకు పథకాలు అమలు అవుతాయని ప్రతీ ఒక్కరూ దరఖాస్తులు చేసు కోవాలని ఎంపీఓ పాక శ్రీనివాస్ అన్నారు. మండ లంలోని ఏను గల్లు గ్రామంలో బుధవారం ప్ర జాపాలన అభయహస్తం, గ్యారంటీల అప్లికేషన్ కొరకు గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని దరఖాస్తులు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధమ్మిశెట్టి సంధ్యారాణి-నర్సింగం, ఎంపీటీసీ కొల మల్లయ్య, ఉప సర్పంచ్ పెండ్లి రమేష్, పంచాయతీ సెక్రెటరీ యాకూబ్, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే చల్లా పరామర్శ



ఒనవతెలంగాణ-ఆత్మకూరు

మండల బీఆర్ఎస్ నాయకులు, అక్కంపేట వాస్తవ్యులు ఎనకతాళ్ల రవీందర్ తండ్రి మొగిలయ్య ఇటీవల మృతి చెందారు. బుధవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మొగిలయ్య కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవిధంగా ఆత్మకూరు మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన మందుల మల్లారెడ్డి కుటుంబాన్ని ధర్మారెడ్డి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, తిరుమలగిరి సర్పంచ్ రంపిసామనోహర్, ఆత్మకూరు బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు పాపని రవీందర్, నాయకులు కాంతాల కేశవరెడ్డి, భాష బోయిన సాగర్, రేవూరి ప్రవీణ్‌రెడ్డి, నత్తి సుధాకర్, ఎండి అంకుష్, ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టిఆర్ఎస్ నాయకుడు దేవేందర్ కు పరామర్శ

పరకాల : రాజపేట కాలనీకి చెందిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల దేవేందర్‌కు గుండెపోటు రావడంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన తరుణంలో బుధవారం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానసికంగా ధైర్యంగా ఉన్నప్పుడే ఆరోగ్యంగా ఉంటామన్నారు. నా అభివృద్ధికి, టిఆర్ఎస్ పార్టీకి కృషిచేసిన ప్రతి ఒక్క నాయకుడిని, కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. అన్ని విధాలుగా ఆదుకునే బాధ్యత నాదేనని దేవేందర్ కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో బాధిత కుటుంబసభ్యులతో పాటు టిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా రాజపేట కాలనీకి చెందిన మరో టిఆర్ఎస్ పార్టీ పట్టణ సంయుక్త కార్యదర్శి బట్టు రవి తల్లి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం బట్టు రవి తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు









నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల బాలుర గురుకుల పాఠశాలలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్‌లు సుభాషిని దేవి, మోతే రాజ్‌కుమార్‌లు ఆమె చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. సావిత్రిబాయి పూలే యొక్క గొప్పతనాన్ని, బాలికల విద్య కోసం చేసిన కృషిని విద్యార్థులకు వివరించారు. ఈకార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో తెలంగాణ ఉద్యమకారుడు దామెరకొండ కొమురయ్య ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 193వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో నాయకులు మారపల్లి రాజు, మస్కే సదయ్య, ఉప్పు నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో..

పర్వతగిరి: మండల కేంద్రంలో దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయి పూలే 139 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, రాష్ట్ర మహిళా సంఘం నాయకురాలు పంజా కల్పన మాట్లాడుతూ భారతీయ సామాజిక విప్లవకారిని భారత దేశ తొలి మహిళ ఉపాధ్యాయిని, రచయిత బహుజన వర్గాల కోసం కృషి చేసిన మొదటి భారతదేశ చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాలను యావత్ దేశ ప్రజలందరూ ఘనంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఆర్‌ఎస్‌పీవరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాసు కుమార్, తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు తాటికాయల నరసయ్య, రైతు సంఘం నాయకులు ఎన్నమనేని వెంకటేశ్వరరావు, ప్రజాసంఘాల నాయకులు దళిత అవార్డు గ్రహీత జంగిలి బాబు, బొట్ల భాస్కర్, కట్ట వీరభద్రయ్య, అర్థం యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

పరకాల:

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను బుధవారం పట్టణంలోని స్థానిక అంబేద్కర్ భవనంలో నిర్వహించారు. ఈసందర్భంగా సావిత్రిబాయి పూల చిత్రపటానికి స్థానిక బహుజన సమాజ్ పార్టీ నాయకులు ఎల్తూరి శ్రీనివాస్, ఆముదాలపల్లి మల్లేష్ గౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో మహిళల ఆర్థిక అభివృద్ధికి ఎంతో కృషిచేసిన మహానుభావులన్నారు. నేటి సమాజంలో మహిళ ప్రాముఖ్యతను చాటి చెప్పిన గొప్ప మహానుభావురాలని కొనియాడారు. ఈసందర్భంగా స్థానిక అంబేద్కర్ భవనంలో ప్రజా పాలన కార్యక్రమం ప్రజలు సద్వినియోగం చేసుకునేలా వారికి కేటాయించిన నాలుగవ వార్డు లోని ప్రతి ఇంటికి, ప్రతి గడపకు చేరి ప్రభుత్వం అందించే ఆరు గ్యారెంటీ పథకాల అమలుకు దరఖాస్తు చేసుకోవాలని వివరించి తెలపడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును వివరిస్తుండడంతో 16వ వార్డు అధికారి కంది శిరీష- శ్రీనివాస్ రెడ్డి ని స్థానిక ఉద్యోగ సోదరీమణులు శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు తోపాటు మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లీడ్ గ్రంథాలయంలో ...

నర్సంపేట: నర్సంపేటలోని లీడ్ గ్రంథాలయంలో సావిత్రిబాయి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ కవి దర్భశయనం శ్రీనివాసాచార్య హాజరయ్యారు. మట్టికవిగా, రైతుకవిగా ప్రసిద్ధిగాంచిన శ్రీనివాసాచార్య మాట్లాడుతూ స్త్రీ విద్యకై కృషి చేసిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, అక్షర చైతన్య స్ఫూర్తి, సమాజాన్ని మార్చేందుకు చదువే ఆయుధమని తలచిన ఆదర్శ మూర్తి సావిత్రిబాయి పూలే అన్నారు. సావిత్రిబాయి పూలే అణగారిన జీవితాల్లో అక్షరదారి అని అటువంటి మహనీయులు మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే అడుగుజాడల్లో కాసుల రవికుమార్ శోభారాణి దంపతులు కొనసాగుతూ పలువురికి ఆదర్శంగా నిలుస్తుండడం అభినందనీయమన్నారు. దర్భశయనం శ్రీనివాసచార్యను రవికుమార్ దంపతులు, తదితర కవులు సన్మానించారు. ఈకార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ వెంకట్రామనర్సయ్య, లాయర్లు షేక్ రహీముద్దీన్, యూనస్, ఎస్బీడీసీఎల్ ఉద్యోగి రమేష్, కవులు శిల్పా జగదీష్, కేతిరెడ్డి యాకుబ్‌రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు:

భారతదేశపు మొట్టమొదటి సామాజిక కవయిత్రి, ఉపాధ్యాయురాలు పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన సావిత్రిబాయిపూలేను నేటి తరం, యువత, విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు నడవాలని ఎంపీపీ మార్క సుమలత రజినికర్ గౌడ్ అన్నారు. బుధవారం సావిత్రిబాయి 193వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు అర్షం వరుణ్ గాంధీ, సొసైటి చైర్మెన్ ఎరుకొండ రవీందర్, సీనియర్ నాయకుడు రంగన్న సూపరింటెండెట్ తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ:

నెక్కొండ మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ భవనంలో అంబేద్కర్, దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారతదేశ మొదటి మహిళ ఉపాధ్యాయురాలు, సామాజిక సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే 193వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సావిత్రిబాయి జయంతి నిర్వహించాలని, ఉపాధ్యాయురాలు దినోత్సవంగా జనవరి 3వ తేదీన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి, సీనియర్ నాయకులు కొంగర సూర్యారావు, కందిక చెన్నకేశవులు, మనుబోతుల మల్లయ్య, గారే శ్యాంప్రసాద్, గారే వనిత, సీసీ రవీందర్, మూసిని శ్వేత, మైనాభి, రజిత, కిషన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మట్టెవాడ:

ఖిలా వరంగల్ మండలం పడమరకోట పద్మశాలి భవన్ లో సావిత్రిబాయి 193వ జయంతి వేడుకలు మూన్మెంట్ 21 ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మైదం సంజీవ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ సభ్యురాలు ప్రీతి దయ విచ్చేసి సావిత్రి పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ స్త్రీలకు విద్య నేర్పించడానికి సావిత్రిబాయిపూలే ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారని కష్టాల ఫలితమే నేడు స్త్రీలకు విద్యాదానం దక్కిందని అన్నారు. కు ఈ కార్యక్రమంలో ఎండి సలీం, హరిప్రసాద్, అశోక్, నరేష్, సుజెంద్ర, మైదం రవన్న, రాజు, అరుణ, సుజాత, సరోజన, సునీత, శోభారాణి, రూపాన్ని పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా:

హనుమకొండ జిల్లా జేఏసీ, తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘం ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను తెలంగాణ తల్లి విగ్రహం మర్కజీ స్కూల్ సెంటర్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. ఉద్యమ కారులు తాడిశెట్టి రాజేశ్వర్ రావు , కన్వీనర్ తాడిశెట్టి క్రాంతి కుమార్ కార్తీక్, రవీందర్, తిరుపతి డివైఎఫ్ నాయకులు, కృష్ణ, రాఖీ, రవి, సాయితేజ, కొండయ్యలు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు తన దృష్టికి వస్తే తక్షణమే పరిష్కరిస్తా: డీఎంహెచ్‌వో

వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ-మట్టెవాడ



జిల్లాలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది ఏదైనా సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తన దృష్టికి వస్తే వెంటనే పరిష్కరిస్తానని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కె.వెంకటరమణ ఉద్యోగులకు హామీ ఇచ్చారు. తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్ట్ అసోసియేషన్, రాష్ట్ర అధ్యక్షులు, ఐఎన్‌టీయూసీరాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా డీఎంహెచ్‌వోడాక్టర్ కె.వెంకట రమణని శాలువాలు, బొకేలతో ఘనంగా సన్మానం చేసారు. ఈనూతన సంవత్సరంలో ఉద్యోగులు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనిచ ఏమైనా సమస్యలు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని ఉద్యోగులను కోరారు అనంతరం బత్తిని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో పనిచేస్తున్న వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు నేషనల్ హెల్త్ ప్రోగ్రాం లు, స్టేట్ హెల్త్ ప్రోగ్రాంలు అన్నీ కుడా విజయవంతం చేసి రాష్ట్ర స్థాయిలో మన వరంగల్ జిల్లాను ముందంజలో ఉంచుటకు కృషి చేయాలని అలాగే వరంగల్ జిల్లాలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటిని కూడా పరిష్కరించాలని కోరారు. ఈసమావేశంలో మంచిక ప్రమోద్‌కుమార్ గౌడ్, ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు, ఆఫీస్ సూపరింటెండెంట్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ యన్.గోపాల్ రావు, డిప్యూటీ డెమో లు ఈదురు అనిల్ కుమార్, నవీన్ రాజ్ కుమార్, రాధిక, మేరీ, విజయలక్ష్మి, రజనీకాంత్, మనోజ, సజన, సుధారాణి, సరళ రాణి, పృథ్వి, నేహా, సరిత, శ్వేత, మధు, శోభ, షమీమ్ తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి లబ్దిదారులకు బిల్లులు మంజూరు చేయాలి: ఎంపీపీ



అభివృద్ధి పనుల బిల్లులను వెంటనే చెల్లించాలి

సర్వసభ్య సమావేశంలో పలు అంశాలపై తీర్మాణం

నవతెలంగాణ-సంగెం

గత ప్రభుత్వంలో మంజూరైన గృహలక్ష్మి లబ్దిదారులకు వెంటనే బిల్లులు చెల్లించాలని ఎంపీపీ కందగట్ల కళావతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆమె అధ్యక్షతన జరిగిన సాధారణ సర్వసభ్య సమావేశంలో వివిధ శాఖలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాల సమీక్ష సమావేశాలు, పలు అంశాలపై తీర్మానాలు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం మంజూరు చేసిన గృహలక్ష్మి లబ్దిదారులు ఇండ్లను నిర్మిస్తున్నారని వారికి వెంటనే బిల్లులు చెల్లించాలని, అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులను కూడా వెంటనే విడుదల చేయాలని, కొత్తగా ఏర్పడిన గ్రామపంచాయతీలకు ప్రజా పంపిణీ రేషన్ షాపులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఏకగ్రీవంగా సర్వసభ్య సమావేశంలో తీర్మానాలు చేశారు. ప్రజాపాలనలో ప్రజలందరికీ దరఖాస్తు ఫారాలను తగినన్ని అందుబాటులో ఉంచాలని ఆమె అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, విధి విధానాలను వారికి తెలియజేయాలన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజల అభివృద్ధిలో భాగస్వాములు అవడం సంతోషంగా ఉందని దీన్ని ఎల్లప్పుడూ కొనసాగించాలని ఆమె కోరారు. ఈ సమావేశం అనంతరం వివిధ శాఖల మండల అధికారులు ఎంపీపీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు. ఎంపీడీఓ రవీందర్, ఉపాధ్యక్షులు బుక్క మల్లయ్య, ఎంపీటీసీలు నరసింహస్వామి, ప్రచురణా భాస్కర్ రెడ్డి, మల్లయ్య, కొనకటి రాణి, కోఆప్షన్ నెంబర్ మన్సూర్ అలీ, సర్పంచ్‌లు మంగ్యా నాయక్, కోడూరి రజిత, ఎంపిఓ కొమురయ్య, ఎంఈఓ విజయకుమార్, వ్యవసాయాధికారి యాకయ్య, డిఈ వేణు, ఏఈలు రమేష్, హమీద్, సత్యరాజ్ రోహిణి, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నేటి తరం విద్యార్థులకు సావిత్రిబాయి పూలే ఆదర్శం

నవతెలంగాణ -హనుమకొండ

నేటితరం యువత విద్యార్థులు సావిత్రిబాయి పూలే పోరాటస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు బుధవారం రోజున హనుమకొండ లోని అశోక జంక్షన్ దగ్గర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి గారి 193వ జయంతి సందర్భంగా విద్యార్థులతో కలిసి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్ అనూష మణికొండ,ప్రశాంత్, కార్తీక్, ప్రవళిక అనూష, శిరీష , పావని, సందీప్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



చింతలపల్లిలో శ్రీరాముల అక్షింతల శోభాయాత్ర



నవతెలంగాణ-సంగెం

చింతలపల్లి గ్రామంలో బుధవారం ఉదయం శ్రీరాముల అక్షింతలు వాడ వాడల ఊరేగింపు కార్యక్రమం సర్పంచ్ ఇండ్ల రవికుమార్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా దేవాలయంలో అభిషేకం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు, గురువారం ఉదయం ప్రతి ఇంటికి అక్షింతల వితరణ ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ ఇండ్ల శ్రీనివాస్, ఎంపీటీసీ పావని యుగంధర్, ఉపసర్పంచ్ రాధిక, సొసైటీ చైర్మన్ వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు, చింతల నర్సయ్య, కుందారపు శ్రీనివాస్, నాగరాజు, గంగాధర్, కృష్ణ,సాంబరాజు, గుర్రం రవీందర్, డైరెక్టర్లు, వార్డు సభ్యులు, ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-నర్సంపేట

నర్సంపేట డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. బుధవారం పట్టణంలోని డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన ప్రమాణ స్వీకరణోత్సవానికి ముఖ్యఅతిథిగా జిల్లా రైస్ మిల్లర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు తోట సంపత్‌కుమార్, కార్యదర్శి గోనెల రవీందర్, కోశాధికారి తక్కళ్లపెల్లి యుగేందర్‌రావు నూతన కమిటీచే ప్రమాణం స్వీకరణ చేయించారు. నూతన కమిటీ సంఘం నియమావళిని తూచా తప్పకుండా అమలు చేస్తూ రైస్‌మిల్లర్ల సమస్యలను పరిష్కరించడంలో చొరువ చూపాలని సూచించారు. అసోసియేషన్ అధ్యక్షులుగా గంధం నరేందర్, కార్యదర్శిగా శింగిరికొండ మాధవశంకర్, కోశాధికారి కురుమగడ్డ రవి, ఉపాధ్యక్షులుగా పబ్బ రమేష్, బాల్నే బాలింగం, జంగా రాజిరెడ్డి, జూలూరి వేణు, మద్దెనపెల్లి సత్యం, ఆర్గనైజింగ్ సెక్రటరీ భూస ఈశ్వర ప్రసాద్, జాయింట్ సెక్రటరీ మార్త మార్కేండయ, శ్రీరామ్ కిరణ్ బాధ్యతల స్వీకరణ చేశారు. ఈసీ మెంబర్‌లుగా ఊటుకూరి సాంబయ్య, చింతకింది తిరుపతి, పెరుమండ్ల శ్రీధర్ రెడ్డి, మామిండ్ల వీరారెడ్డి, గొల్లపూడి కృష్ణ, ఎండీ.ఖలీల్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈకార్యక్రమంలో రైస్ మిల్లర్లు మాదారపు చంద్రశేఖర్, చకిలం కృష్ణమూర్తి, ఇర్కు కోటేశ్వరావు, విభూది శివకుమార్, కోమండ్ల భూపాల్‌రావు, దుబ్బ రమేష్, బండారి దామోదర్, అల్లంకి గౌరయ్య, మోతె జైపాల్ రెడ్డి, బాల్నే సర్వేశం, పాలకుర్తి శ్రీనివాస్, హమాలి సంఘం అధ్యక్షులు కొల్లూరి లక్ష్మీనారాయణ, గోనె యువరాజు, అనంతగిరి రవి, తదితర రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

అద్దెబస్ యజమానుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-నర్సంపేట

ఆర్టీసీ అద్దె బస్ యజమానుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అద్దె బస్సు యజమానుల యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు నాగిశెట్టి ప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మీ పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో ఒక్కో బస్సులో 80 మంది నుంచి 100 మంది ప్రయాణిస్తున్నారని తెలిపారు. అధిక ప్రయాణికుల వల్ల అద్దె బస్సుల టైర్లు పాడవడం, కట్టాలు విరిగిపోతూ నిర్వహణ భారం పెరిగిపోయి డీజిల్ అధికంగా వినియోగించి నష్టపోవాల్సి వస్తుందన్నారు. బస్సులో 50 మందికి మాత్రమే ప్రమాద బీమా సౌకర్యం ఉంటుందని అంతకు మించి ప్రయాణికులను తీసుకపోతున్న క్రమంలో ప్రమాదాలు చోటుచేసుకొన్నట్లయితే జరిగే నష్టానికి యజమానే బాధ్యత వహించాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ఆర్టీసీ యాజమాన్యం అద్దె బస్సు యజమానుల సమస్యలను పరిష్కరించాలని లేకపోతే 5వ తేది నుంచి బస్సులను నిలిపివేయాల్సి వస్తుందని స్పష్టం చేశారు.

ఆకారపు గుడిలో అయోధ్య అక్షత వితరణ

నవతెలంగాణ-మట్టెవాడ

చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ స్టేషన్ రోడ్డులోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం ఆకారపు వారి గుడిలో అయోధ్య నుంచి వచ్చిన శ్రీరామ అక్షతల వితరణ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు లంక శివకుమార్‌శర్మ, రాపాక జగన్మోహనశర్మలు ఆలయంలో అయోధ్య అక్షతలను పూజించి అనంతరం కృష్ణ కాలనీలోని ప్రజలకు వితరణ చేశారు. ఈకార్యక్రమంలో ఆకారపు హరి స్వాతి, స్థానిక కార్పొరేటర్ అనిల్ కుమార్, రామచంద్రారావు, వేణుగోపాల్ ముందాగా, బండారు ధవలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

